
అభ్యుదయం

The Pride of Telugu national daily

RNI: TEL TEL /2019/12836



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్ :- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ శుక్రవారం 13-11- 2026 సంపుటి : 6 సంచిక : 266 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

హైదరాబాద్ కొత్త సీపీగా మహేశ్ భగవత్ నియామకం



- ఫైర్ సర్వీసెస్ డీజీగా వీసీ సజ్జనార్‌కు బాధ్యతలు
- జైళ్ల శాఖ డీజీగా స్వాతి లక్రా నియామకం
- మహిళా భద్రత విభాగం డీజీగా సౌమ్య మిశ్రా
- ఏసీబీ డీజీగా చారు సిన్హాకు కీలక బాధ్యతలు
- పోలీస్ శాఖలో భారీ మార్పులు చేపట్టిన ప్రభుత్వం

మహిళల రాజకీయ, ఆర్థిక భాగస్వామ్యం మరింత పెరగాలి

-మహిళా సాధికారతకు ప్రత్యేక టెక్ పార్క్ -ఉచిత భూమి, ప్రోత్సాహకాలు
-ఉమెన్ అండ్ గ్రోత్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు





మారుతున్న యుద్ధ తీరుకు అనుగుణంగా సైన్యం సిద్ధం కావాలి

- మారుతున్న యుద్ధ తీరుపై రాజ్‌నాథ్ ఆందోళన
- డ్రోన్లతో పెరుగుతున్న కొత్త ముప్పులు
- త్రివిధ దళాల రక్షణ సామర్థ్యాల పెంపునకు పిలుపు
- సైన్యానికి రక్షణ మంత్రి పిలుపు

రాజ్యాంగం పేరుతో రాజకీయాలు..



- రాహుల్‌గాంధీ పేరు ప్రస్తావించకుండానే ప్రధాని పరోక్ష విమర్శలు
- జేబుల్లో రాజ్యాంగ ప్రతులు పెట్టుకుని తిరుగుతున్నారంటూ ఎద్దేవా
- అధికారం కోల్పోయినా అధికార మత్తు వీడటం లేదని వ్యాఖ్య
- రాజ్యాంగం, ప్రజాస్వామ్యం తమ జేబుల్లోనే ఉన్నట్లు భావిస్తున్నారంటూ సెటైర్లు
- గుజరాత్ అభివృద్ధి నివేదికను ప్రచురించకుండా అడ్డుకున్నారని ఆరోపణ
- పరిశోధకులపై నివేదిక మార్చాలంటూ ఒత్తిడి తెచ్చారని వెల్లడి
- అధికార అహంకారం కాంగ్రెస్ నేతలకు చాలాకాలంగా ఉందని విమర్శ
- రైతులు ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించాలని పిలుపు
- ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మళ్లాలని ప్రధాని సూచన

టిమ్స్ ఆస్పత్రుల్లో జూన్ 2 నుంచి పూర్తిస్థాయి వైద్య సేవలు

- మూడు టిమ్స్‌లకు ఏకీకృత నియామకాలు
- అవసరాలను బట్టి ఆస్పత్రుల మధ్య బదిలీలు
- నిమ్స్, టిమ్స్ మధ్య సమన్వయం ఉండాలి
- వైద్య సిబ్బంది నియామక ప్రక్రియ వేగవంతం
- 2027 చివరికి ఉస్మానియా కొత్త భవనం
- వైద్యులు, సిబ్బంది హాజరుకు బయోమెట్రిక్ అమలు తప్పనిసరి

- అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశం
- వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, నిమ్స్ విస్తరణ పనులకు గడువు విధింపు
- 2027 డిసెంబరు నాటికి ఉస్మానియా నూతన ఆస్పత్రి అందుబాటులోకి
- మూడు టిమ్స్ ఆస్పత్రులకు ఏకీకృత నియామక విధానం అమలు
- అవసరాలకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది బదిలీలకు ప్రత్యేక వ్యవస్థ
- వైద్య సిబ్బంది నియామకాలు, పరికరాల కొనుగోళ్లు వేగవంతం చేయాలి
- నిమ్స్‌పై ఒత్తిడి తగ్గించేందుకు సనత్‌నగర్ టిమ్స్ వినియోగం
- వైద్యులు, సిబ్బంది హాజరుకు బయోమెట్రిక్ తప్పనిసరి
- నిర్మాణంలో ఉన్న 79 డయాలసిస్ కేంద్రాల పనులు త్వరగా పూర్తి చేయాలి
- మూడేళ్లలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 13,401 పోస్టుల భర్తీ
- మరో 5,640 వైద్య, ఆరోగ్య శాఖ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగింపు

మిగతా 2లో



హైదరాబాద్, అభ్యుదయం
వచ్చే జూన్ 2 నాటికి అల్వాల్, ఎల్బీనగర్‌లోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, నిమ్స్ విస్తరణ పనులు పూర్తి కావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే ఏడాది డిసెంబరు నాటికి ఉస్మానియా నూతన ఆస్పత్రి భవనం పనులు పూర్తి చేసి రోగులకు వైద్య సేవల కోసం అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖపై గురువారం సీఎం సమీక్షనిర్వహించారు. టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి,

మిగతా 2లో



చంద్రబాబు సమర్థ నాయకత్వంలో రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు

- విశాఖ స్టీల్ సిటీ నుంచి సిలికాన్ సిటీగా రూపాంతరం
- ఓర్వకల్లు, పూడిమడకలో గ్రీన్ ఎనర్జీ కేంద్రాల అభివృద్ధి
- మేధోసంపత్తి హక్కులకు భారత్ పూర్తి గౌరవం
- తయారీ, పర్యాటక రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం
-కేంద్రమంత్రి పీయూష్ గోయల్

2లో

నిర్మల్‌లో బీఆర్ఎస్ రైతు గర్జనకు భారీ స్పందన

- స్థానిక బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఎన్నికల హామీలపై నిలదీత
- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో హామీల అమలుపై ప్రశ్నలు
- రైతుబంధు నిలిపివేతపై రేవంత్‌రెడ్డి పాత వ్యాఖ్యల వీడియో ప్రదర్శన
- 'దివానా.. దివానా.. రేవంత్‌రెడ్డి' అంటూ సభలో నినాదాలు
- రైతు సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు
- సభ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం

- కేటీఆర్ సభకు జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు
- ఎన్టీఆర్ మినీ స్టేడియం కిక్కిరిసి రోడ్లపైకి చేరిన జనసందోహం
- గంటపాటు సాగిన కేటీఆర్ ప్రసంగానికి ప్రజల నుంచి విశేష స్పందన
- కాంగ్రెస్ మూడేళ్ల పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు



నిర్మల్, నవంబర్ 12అభ్యుదయం : నిర్మల్ గడ్డపై గులాబీ గర్జన మోగింది. రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీఆర్ఎస్ నిర్వహించిన రైతు గర్జన మహాసభకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీగా తరలివ చ్చారు. పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా రైతులు, యువకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో నిర్మల్ పట్టణం జనసంద్రంగా మారింది. ఎన్టీఆర్ మినీ స్టేడియం సభా ప్రాంగణం కిక్కిరిసిపోగా.. లోపల చోటు దొరకక వేలాది మంది ప్రజలు రోడ్లపై నిలబడి కేటీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై దాదాపు గంటపాటు చేసిన ప్రసంగం సభకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రసంగం ఆద్యంతం ప్రజల నుంచి చప్పట్లు, హర్షధ్వానాలు

మిగతా 2లో

స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి



-శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత
-నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల్లో సీసీటీవీ నిఘా తప్పనిసరి
-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ

ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ రాజీనామా

- ఎన్విడియా సీఈవో పదవికి జెన్సన్ హువాంగ్ రాజీనామా
- బోర్డు సభ్యత్వం నుంచి కూడా వైదొలిగిన హువాంగ్
- తాత్కాలిక సీఈవోగా కొలెట్ క్రెస్ నియామకం
- వివాహేతర సంబంధాల ఆరోపణలతో ముదిరిన వివాదం



నిర్మల్‌లో బీఆర్ఎస్ రైతు గర్జనకు భారీ స్పందన

వ్యక్తమయ్యాయి.మూడేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహార శైలిపై అసంతృప్తితో ఉన్న ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చారనే అభిప్రాయం బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో వ్యక్తమైంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులు, యువకులు పెద్ద ఎత్తున రావడం పార్టీ నాయకత్వానికి ఉత్సాహాన్నిచ్చింది. జన సమీకరణలో నాయకులు రూపొందించిన వ్యూహాలు ఫలించడంతో సభా ప్రాంగణం జనంతో నిండింది. బుధవారం సాయంత్రం 5 గంటలకు కేటీఆర్ రానున్నారని ప్రచారం జరగగా, మధ్యాహ్నం 2 గంటల నుంచే ప్రజలు సభాస్థలికి చేరుకోవడం కనిపించింది. కేటీఆర్ ప్రసంగిస్తున్నంతసేపు జనం కుర్చీల్లోనే ఉండి ప్రతి అంశాన్ని ఆసక్తిగా ఆలకించడం, కీలక వ్యాఖ్యల సందర్భంగా చప్పట్లతో స్పందించడం కనిపించింది. సభ ముగిసిన తర్వాత కూడా కేటీఆర్ మాట్లాడిన అంశాలపై పట్టణంతోపాటు పల్లెల్లో జోరుగా చర్చ సాగుతున్నది.

స్థానిక ఎమ్మెల్యేపై ఘాటు విమర్శలు

రాష్ట్రస్థాయి రాజకీయ అంశాలతోపాటు నిర్మల్ నియోజకవర్గ రాజకీయాలపైనా కేటీఆర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకొని ఆయన ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రస్తావించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల హామీలను సభా వేదికపై ఏర్పాటు చేసిన తెరపై ప్రదర్శిస్తూ.. వాటిలో ఏ ఒక్కటైనా అమలైందా? అంటూ ప్రజలను ప్రశ్నించారు. దీంతో సభకు హాజరైన వారు చేతులు ఊపుతూ కాలేదని స్పందించడం చర్చనీయాంశమైంది. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీల తీరును ప్రశ్నిస్తూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో చర్చకు దారితీయగా, వాటికి సంబంధించిన వీడియోలు, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. అలాగే రైతులకు ఇచ్చిన హామీల విషయంలోనూ కేటీఆర్ గంతలో రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగాలను సభా వేదికపై వీడియోల రూపంలో ప్రదర్శించారు. ముఖ్యంగా రైతుబంధు పథకాన్ని రద్దు చేసే ప్రసక్తే లేదని, అలా చేసేందుకు నేనేమైనా దివానా గాన్నా? అంటూ గతంలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తెరపై చూపించారు. మూడేళ్లలో మూడుసార్లు రైతుబంధు నిలిపివేసిన రేవంత్‌రెడ్డిని ఏమనాలా? అంటూ కేటీఆర్ ప్రజలను ప్రశ్నించడంతో.. సభలో పాల్గొన్నవారు 'దివానా.. దివానా.. రేవంత్‌రెడ్డి' అంటూ నినాదాలు చేశారు. రైతుబంధు, రైతు సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై కేటీఆర్ చేసిన విమర్శలకు ప్రజల నుంచి నుంచి మంచి స్పందన లభించింది.

'సోషల్' సునామీ..

సభలో కేటీఆర్ చేసిన కీలక వ్యాఖ్యలు, స్థానిక ఎమ్మెల్యేకు సంబంధించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, రేవంత్‌రెడ్డి పాత ప్రసంగాల వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలతోపాటు సాధారణ ప్రజలు సభలోని ప్రసంగాల క్లిప్పింగ్స్ షేర్ చేస్తుండటంతో రైతు గర్జన అంశం ఆన్‌లైన్ వేదికలపైనా చర్చనీయాంశంగా మారింది. గ్రామాల్లోనూ కేటీఆర్ వ్యాఖ్యలపై రాజకీయ చర్చలు సాగుతున్నాయి. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావడం, ప్రసంగానికి లభించిన స్పందనతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తున్నది. రైతు గర్జన మహాసభ నిర్వహణ, ఏర్పాట్లు, జన సమీకరణలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ విప్ బాల్క సుమన్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాం కిషన్‌రెడ్డి, శ్యాంసుందర్, డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, విలాస్ గాదేవార్, యువ నాయకుడు నల్ల వినయ్‌రెడ్డి కీలకంగా వ్యవహరించారు. వీరితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేశారు. బహిరంగ సభకు లభించిన ప్రజాదరణతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమరోత్సాహంతో ఉన్నారు.

భరోసా నింపింది..సోన్, నవంబర్ 12 ః నిర్మల్ జిల్లా కడెం మండలంలోని బెల్లాల్ గ్రామం. రైతు గర్జన సభ ఉందని తెలిసి బుధవారం మధ్యాహ్నమే నిర్మల్ జిల్లా కేంద్రానికి చేరుకున్నాంమూడేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన తీరు బాగుంది. కేసీఆర్ పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి మళ్లీ గుర్తుకొస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వంపై జనం ఎంత కోపంతో ఉన్నారో అర్థమవుతున్నది.

చంద్రబాబు సమర్థ నాయకత్వంలో
రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు

విశాఖపట్నం,టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుందని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అన్నారు. విశాఖ వేదికగా జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థలపై సీఎం చంద్రబాబు ముందే ఆలోచించారన్నారు. పెట్టుబడులతో వస్తున్న వారికి నమ్మకం కల్పించడంలో ఆయన దిట్ట అని కొనియాడారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చారన్నారు.సంక్షోభాలు, సవాళ్లు ఎన్ని ఉన్నా ప్రపంచ పెట్టుబడిదారులకు భారత్ భరోసాగా నిలుస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనను ప్రశంసించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను దాటి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నారని కొనియాడారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేయడం పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచుతుందన్నారు. చంద్రబాబు సమర్థ నాయకత్వంలో రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. నీరు, నిప్పులా చంద్రబాబు, మోదీ: ప్రధాని మోదీ, చంద్రబాబు ఆర్ఆర్ఆర్ సినిమాలో మాదిరిగా నీరు, నిప్పులా కలిసి అభివృద్ధి కోసం పని చేస్తున్నారని వ్యాఖ్యానించారు. విశాఖ స్టీల్ నగరం నుంచి సిలికాన్ సిటీగా ఎదుగుతోందని, ఓర్వకల్లు, పూడిమడక గ్రీన్ ఎనర్జీ కేంద్రాలుగా రూపుదిద్దుకుంటున్నాయని వెల్లడించారు. మేధోసంపత్తి హక్కులను భారత్ పూర్తిగా గౌరవిస్తుందని, విదేశీ సంస్థల సాంకేతిక పరిజ్ఞానాన్ని బలవంతంగా కోరడం కానీ, వారి మేధోసంపత్తిని దుర్వినియోగం చేయడం కానీ చేయబోమని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. నాణ్యమైన ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో, వేగంగా తయారు చేసుకునేందుకు పరిశ్రమలకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రపంచ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు.

మారుతున్న యుద్ధ తీరుకు అనుగుణంగా సైన్యం సిద్ధం కావాలి

యుద్ధాల తీరు మారుతున్నదని, ఈ నేపథ్యంలో ఏ రూపంలోనైనా ముప్పు పొంచి ఉండవచ్చని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వాటిని ఎదుర్కొనేందుకు, ఆకస్మిక దాడులు నిర్వహించేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని సైన్యానికి పిలుపునిచ్చారు. ఢిల్లీ లో నిర్వహించిన వైమానిక దళ కమాండర్ల సమావేశంలోఆయన మాట్లాడారు. రక్షణ, ప్రతిదాడుల విషయంలో అధునాతన పద్ధతులను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.నిఘా, పర్యవేక్షణ సామర్థ్యాలను నిరంతరం పెంచుకోవాలని, ముప్పును ముందే పసిగట్టి నష్టం సంభవించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని రాజ్‌నాథ్ దిశానిర్దేశం చేశారు. శత్రువులు కోలుకోవడానికి సమయం ఇవ్వని సామర్థ్యాలను మన రక్షణ దళాలు పెంపొందించుకోవాలని, శత్రువులు ఉన్నపళంగా దాడి చేసినా వారి వ్యూహంలో చిక్కుకోకుండా ముందే అప్రమత్తమయ్యేలా బలంగా మారాలని సూచించారు. మన చర్యలు వారి ఊహకందని విధంగా ఉండాలన్నారు.గూఢచార, నిఘా యంత్రాంగాలను మరింత బలోపేతం చేసుకోవాలని, ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనేందుకు ప్రతిక్షణం సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్-రష్యా, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాల గురించి ఆయన ప్రస్తావించారు. ఆధునిక యుద్ధాల్లో రైఫిళ్ల కంటే డ్రోన్‌లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌కు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. ఆత్మాహుతి డ్రోన్‌లు, నిఘా డ్రోన్‌ల వల్ల తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సైబర్ యుద్ధాలు, అంతరిక్షంలోనే ఆయుధాలను మోహరించి శత్రువులపై దాడి చేయడం లాంటి అత్యాధునిక యుద్ధ రీతుల కోసం ప్రత్యేక విధానాలను అభివృద్ధి చేయాలని వైమానిక దళానికి పిలుపునిచ్చారు.

స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

అమరావతి, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణ, పటిష్టమైన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ మాట్లాడుతూ గతంలో స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో సమస్యాత్మక జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న సందర్భాలు ఉన్నాయని, సుప్రీంకోర్టు జోక్యం, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణలో గణనీయమైన మార్పులు వచ్చాయని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను అధికారులు, పోలీసు యంత్రాంగం సమష్టి కృషితో విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు.

ఎన్నికల షెడ్యూల్‌పై సమీక్ష:

ఇప్పటికే నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతో పాటు తొలి విడతలో 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. తదుపరి ఎంపీపీ అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 19 న, జెడ్పీపీ చైర్మన్ ఎన్నికలు నవంబర్ 20 న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మిగిలిన 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు నవంబర్ 12 న నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 26 న పోలింగ్, నవంబర్ 30 న ఓట్ల లెక్కింపు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాల కలెక్టర్ల నుంచి అందిన అభిప్రాయాలు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను పరిగణనలోకి తీసుకుని కౌంటింగ్ తేదీలో మార్పు చేసినట్లు వివరించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలకు మూడు విడతల్లో నోటిఫికేషన్లు:

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. మొదటి విడతకు నవంబర్ 13 న, రెండో విడతకు నవంబర్ 16 న, మూడో విడతకు నవంబర్ 19 న నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

మహిళల రాజకీయ, ఆర్థిక భాగస్వామ్యం మరింత పెరగాలి

విశాఖపట్నం,మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లోనూ సమాన భాగస్వాములుగా ఎదిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళల భాగస్వామ్యం రాజకీయ, ఆర్థిక రంగాల్లో 50 శాతానికి మించినప్పుడే తనకు సంపూర్ణ సంతృప్తి కలుగుతుందని అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా టెక్ పార్క్ ఏర్పాటు చేసి, ఉచితంగా భూమితో పాటు అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించారు. విశాఖపట్నంలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా నిర్వహించిన 'ఉమెన్ అండ్ గ్రోత్ సమ్మిట్'లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. 'ది ఉమెన్ హూ విల్ షేప్ ది నెక్స్ట్ ఎకానమీ: లీడర్‌షిప్, క్యాపిటల్, అంబిషన్' అనే థీమ్‌తో జరిగిన ఈ సదస్సులో కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ, సీఐఐ ప్రతినిధులు, అలయన్స్ ఫర్ గ్లోబల్ గుడ్ సభ్యులు, పారిశ్రామికవేత్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు అవకాశాలిస్తే అద్భుత విజయాలు:

మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే వారు అద్భుతమైన విజయాలు సాధిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. పుట్టుక నుంచే మహిళల పట్ల వివక్ష చూపే ధోరణి సమాజంలో ఉందని, కొడుకు కుటుంబంతోనే ఉంటాడని, కూతురికి పెళ్లి చేసి పంపించేస్తామనే ఆలోచన మారాలని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థంగా నడిపించడం మహిళా సామర్థ్యానికి నిదర్శనమన్నారు.

విద్య, ఉద్యోగ రంగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో 50 శాతం మహిళలకు ప్రాతినిధ్యం కల్పించామని, అత్యంత విద్యావంతులైన మహిళలకు మేయర్లు, చైర్‌పర్సన్లు, జెడ్పీ చైర్‌పర్సన్లుగా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవకాశాలు కల్పించి, అందరూ అభివృద్ధి చెందాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు.

డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శం:

ఆంధ్రప్రదేశ్‌లో మహిళా స్వయం సహాయక సంఘాలు సాధించిన విజయాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో 1.13 కోట్ల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల సభ్యులుగా ఉన్నారని, ఈ సంఘాల వద్ద రూ.30 వేల కోట్ల కార్పస్ ఫండ్ ఉందని తెలిపారు. ప్రస్తుతం ఈ సంఘాలు దాదాపు రూ.లక్ష కోట్ల టర్నోవర్ సాధిస్తున్నాయని వెల్లడించారు. డ్వాక్రా మహిళలు తాము తీసుకున్న రుణాల్లో 99.6 శాతం తిరిగి చెల్లిస్తున్నారని, మహిళలకు ఆర్థిక క్రమశిక్షణ, వ్యాపార నిర్వహణ సామర్థ్యం ఎంతగా ఉన్నాయో ఇది తెలియజేస్తోందన్నారు. మహిళల వద్ద రూ.10 ఉంటే దానిని రూ.100గా మార్చగల వ్యాపార నైపుణ్యం వారిలో ఉందని వ్యాఖ్యానించారు. స్వయం ఏపీ బ్రాండ్‌తో మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. మహిళలు కేవలం స్వయం ఉపాధికే పరిమితం కాకుండా, పెద్దఎత్తున పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో మహిళా శ్రామిక శక్తి 35.8 శాతంగా ఉందని, దీనిని త్వరలోనే 50 శాతానికి తీసుకెళ్లడమే లక్ష్యమని ముఖ్యమంత్రి ప్రకటించారు.

హైదరాబాద్ కొత్త సీపీగా మహేశ్ భగవత్ నియామకం

హైదరాబాద్, నవంబర్ 12: తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖలో భారీ స్థాయిలో ప్రక్షాళన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. కీలక పోస్టుల్లో కొత్త అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్ నియమితులయ్యారు.

ఇప్పటి వరకు హైదరాబాద్ సీపీగా బాధ్యతలు నిర్వహించిన వీసీ సజ్జనార్‌ను తెలంగాణ ఫైర్ సర్వీసెస్ డీజీగా బదిలీ చేసింది. అలాగే జైళ్ల శాఖ డీజీగా స్వాతి లక్రా, మహిళా భద్రత, షీ టీమ్స్, భరోసా విభాగాల డీజీగా సౌమ్య మిశ్రాకు బాధ్యతలు అప్పగించింది. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీగా చారు సిన్హాను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒకేసారి ఇంతమంది కీలక అధికారులకు స్థానచలనం కల్పించడంతో పోలీస్ శాఖలో ఈ బదిలీలు చర్చనీయాంశంగా మారాయి.

ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ రాజీనామా

ప్రపంచ అగ్రగామి చిప్ తయారీ సంస్థ ఎన్విడియా సహ-వ్యవస్థాపకుడు, సీఈవో జెన్సన్ హువాంగ్ తన పదవికి రాజీనామా చేశారు. వరుస వివాదాలు, వివాహేతర సంబంధాల ఆరోపణల నేపథ్యంలో ఆయన ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బోర్డు సభ్యుడిగా కూడా హువాంగ్ వైదొలిగారు. కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఆయన రాజీనామాను తక్షణమే ఆమోదించారు.హువాంగ్ స్థానంలో కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ కొలెట్ క్రెస్‌ను తాత్కాలిక సీఈవోగా నియమించినట్లు బోర్డు ప్రకటించింది. ఫుల్‌టైమ్ సీఈవో ఎంపిక ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించినట్లు బోర్డు తెలిపింది.

టిమ్స్ ఆస్పత్రుల్లో జూన్ 2 నుంచి పూర్తిస్థాయి వైద్య సేవలు

నిమ్స్ విస్తరణ, ఉస్మానియా నూతన ఆస్పత్రి భవనం నిర్మాణ పనులు, ఆయా ఆస్పత్రులకు అవసరమైన పరికరాల కొనుగోలు, వైద్యులు, సిబ్బంది నియామకాలు ఏకకాలంలో పూర్తి కావాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించి ఏకీకృత విధానం పాటించాలని, అవసరాలను బట్టి మూడు టిమ్స్ మధ్య వైద్యులు, సిబ్బంది బదిలీలు జరిగేలా వ్యవస్థ ఉండాలన్నారు. ఆస్పత్రుల నిర్వహణ, హౌస్ కీపింగ్ సిబ్బందిని ఔట్ సోర్సింగ్ విధానంలో చేపట్టాలని సూచించారు. టిమ్స్‌ల పర్యవేక్షణకు గ్రూప్-1 అధికారులను, హౌస్ కీపింగ్ సిబ్బంది పనితీరును పర్యవేక్షించేందుకు విశ్రాంత సైనికాధికారులను నియమిస్తామని తెలిపారు. టిమ్స్‌తో పాటు బోధన, నర్సింగ్ కాలేజీల పనులు, పరికరాల కొనుగోలు ప్రక్రియ ఏకకాలంలో పూర్తవ్వాలని ఆదేశించారు.

నిమ్స్‌లో శస్త్రచికిత్సలకు ఎక్కువ సమయం పడుతోందని, ఆ కారణంగా సనత్‌నగర్ టిమ్స్‌ను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. నిమ్స్‌లో పడకలు లేకపోయినా, శస్త్రచికిత్సలు ఆలస్యమైనా సనత్‌నగర్ టిమ్స్‌ను వినియోగించుకోవాలని సూచించారు. టిమ్స్‌లో వైద్యుల నియామకం పూర్తయ్యే దాకా బయటి నుంచి వైద్యులను నియమించుకోవాలన్నారు. వైద్యులు, సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్తగా 16 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేశామని, నిర్మాణంలో ఉన్న 79 డయాలసిస్ సెంటర్ల పనులు త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరు విషయంలో బయోమెట్రిక్ విధానం అమలయ్యేలా చూడాలన్నారు. మూడేళ్లలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో పడకల సంఖ్యను 30 వేల నుంచి 38 వేలకు పెంచిన విషయాన్ని సీఎం దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. ఈ మూడేళ్లలో ప్రభుత్వాస్పత్రుల్లో ఔట్ పేషంట్ల సంఖ్య 7 కోట్ల నుంచి 9 కోట్లకు పెరిగిందని, ఇన్ పేషంట్ల సంఖ్య 23 లక్షల నుంచి 24.3 లక్షలకు పెరిగిందని సీఎంకు అధికారులు వివరించారు.మూడేళ్లలోనే వైద్యులు, నర్సులు, ఏఎన్ఎంలు, పారా మెడికల్ పోస్టులు ఇలా మొత్తంగా 13,401 నియామకాలు పూర్తి చేశామని సీఎం తెలిపారు. మరో 5,640 నియామకాల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర, వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా చోంగ్తూ, టీజీఎంఎ?సఐడీసీ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్ ముషారఫ్ అలీ ఫరూఖీ, నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్, టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

రాజ్యాంగం పేరుతో రాజకీయాలు..

అధికారం పోయినా ఆ మత్తులోనే ఉన్నారు

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ రాజ్యాంగ ప్రతిని పట్టుకొని తిరగటంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాహుల్‌గాంధీ పేరును ప్రస్తావించకుండానే ఆయనపై సెటైర్లు వేశారు. ఒక జాతీయ వార్తా సంస్థ గురువారం నిర్వహించిన 'కిసాన్ తక్ భారత్ అగ్రికల్చర్ కాన్‌క్లేవ్'లో మోదీ మాట్లాడారు. 'ఈ మధ్యకాలంలో కొందరు తమ జేబుల్లో నుంచి తరచూ రాజ్యాంగ ప్రతులను తీసి చూపిస్తున్నారు. అలా రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వారి జేబుల్లోనే ఉన్నాయని వారు భావిస్తున్నారు. అధికారంలో లేకపోయినా అదే అధికార మత్తులో ఉంటున్నారు. నేను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన ఒక విషయాన్ని గుర్తుచేస్తాను. అప్పుడు ఆర్థిక ప్రగతి పనితనంలో గుజరాత్ దేశంలో నంబర్ వన్ రాష్ట్రంగా నిలిచింది. ఈ విషయాన్ని ఒక మాజీ ప్రధానమంత్రి పేరుతో ఉన్న సంస్థే అధ్యయనం చేసి చెప్పింది. కానీ, ఆ సంస్థ రిపోర్టును ప్రచురించటానికి నాటి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు. రిపోర్టును మార్చాలని పరిశోధకులపై ఒత్తిడి తెచ్చింది. భూమాతను రక్షించుకోవాలంటే రైతులు ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి.. ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

విశాఖ సమ్మిట్ కేవలం పబ్లిసిటీ కోసమే: గుడివాడ అమర్నాథ్



తాడేపల్లి: విశాఖపట్నంలో నిర్వహిస్తున్న పార్టనర్‌షిప్ సమ్మిట్ కేవలం ప్రచారం కోసమేనని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. ఈ సమ్మిట్‌లో పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు ఎవరూ పాల్గొన లేదని, రాష్ట్రానికి ఎలాంటి పెట్టుబడులు రాలేదని ఆరోపించారు. అంతేకాదు చంద్రబాబు వల్ల రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన జరగదని మరోసారి తేలిపోయి ందన్నారు.గతంలో నిర్వహించిన సమ్మిట్‌లలో చేసుకున్న ఒప్పందాలకు, వాస్తవంగా ప్రారంభమైన పరిశ్రమలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన విమర్శించారు. ఇలాంటి ఈవెంట్లు నిర్వహించడం చంద్రబాబుకు ఆనవాయితీగా మారిందని, ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం చేసుకోవడం చంద్రబాబు, లోకేశ్‌లకు అలవాటేనని అన్నారు.గత రెండున్నరేళ్లలో చేసుకున్న ఒప్పందాలు, వాస్తవంగా ప్రారంభమైన పరిశ్రమల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయగలరా? 20 లక్షల ఉద్యోగాలు ఎవరికి కల్పించారో వివరాలు చెప్పగలరా? అని ప్రశ్నించారు. జగన్ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు, పోర్టులను కూడా చంద్రబాబు తన ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.మచిలీపట్నం పోర్టు నిర్మాణాన్ని అడ్డుకునేందుకు చంద్రబాబు కోర్టులకు వెళ్లారని, అయినప్పటికీ జగన్ సమస్యలను పరిష్కరించి ప్రాజెక్టును ఒక కొలిక్కి తీసుకొచ్చారని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని కూడా జగన్ తీసుకొచ్చారని అన్నారు.విశాఖలో 3 వేల ఎకరాల భూమిని ఊరూపేరు లేని కంపెనీలకు చంద్రబాబు కట్టబెట్టారని ఆరోపించారు. ఇప్పటికైనా పబ్లిసిటీ స్టంట్లను చంద్రబాబు ఆపాలని నిర్మాణాన్ని డిమాండ్ చేశారు. జగన్ హయాంలో తీసుకొచ్చిన కంపెనీలకే చంద్రబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత వాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలో నిరు ద్యోగ సమస్య పెరుగుతున్నా చంద్రబాబుకు పట్టడం లేదని అన్నారు. తుపాను వచ్చినా, కరువు వచ్చినా, సమ్మిట్‌లు నిర్వహించినా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయన్సర్లతో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు.

చేతులకు సంకెళ్లు వేసుకుని 101 కిలోమీటర్ల పరుగు..!



ఒక జంట అసాధారణమైన రీతిలో రికార్డుని నెలకొల్పారు. అంతేగాదు సాధారణ పరుగుపందెం కాకుండా పర్వత ప్రాంతాల గుండా చేతులకు సంకెళ్లు వేసుకుని జంటగా పరుగుతీసే పందెంతో ఘనత సృష్టించారు. అంతేగాదు ఆ సవాలుకి ఒక గొప్ప అర్థాన్ని వివరించి..సహకారం విలువను తెలియజేసింది ఈ స్పెయిన్ జంట. ఆ దంపతులే జెస్సికా మునోజ్ పరేడెస్, పెలాయో అల్వారెజ్ రెవుయెల్టాలు. మే 9, 2026న ఈ ఘనతను సాధించారు. ఈ ఇద్దరూ చేతులకు సంకెళ్లు వేసుకుని అత్యంత దూరం పరుగెత్తి గిన్నిస్ రికార్డుని నెలకొల్పారు. 46 ఏళ్ల జెస్సికా ఒక పోలీసు అధికారిణి కాగా, 40 ఏళ్ల పెలాయో స్పానిష్ సివిల్ గార్డ్‌లో పనిచేస్తున్నారు. ఈ జంటకు శారీరక సవాళ్ల పట్ల విపరీతమైన మక్కువ. ఆ ఆసక్తే వారిని ఈ అసాధారణమైన సాహసం నెలకొల్పోలే చేసింది. ఈ జంట దక్షిణ స్పెయిన్‌లోని రోండాలో స్పానిష్ సైన్యం నిర్వహించిన 101 కిలోమీటర్ల పరుగు పందెంలో పాల్గొన్నారు. పర్వత ప్రాంతాల గుండా సాగిన ఈ సవాలు క్షణాలు గడుస్తుంటే..మరింత కష్టతరంగా మారింది. కలిసి పరిగెత్తడానికి నిరంతర సమన్వయం, పరస్పర అవగాహన, ఒకరి కదలికలకు మరొకరు సర్దుకుపోవడం తదితరాలు ఎంతో ముఖ్యమో తెలుస్తుందని అంటోంది జెస్సికా. శారీరక పరిమితులు ఉన్నప్పటికీ ఈ పరుగుపందెంలో పాల్గొన్నారు. అయితే చాలామంది చివరి వరకు కొనసాగించలేక వైదొలగడంతో..ఈ దంపతుల గెలుపు రికార్డు సన్సెషన్‌గా నిలిచింది. అంతేగాదు తమ వృత్తి నేపథ్యాన్ని చూపించేలా సంకెళ్లు ధరించి..సహకారం అనే విలువని తెలియజేయాలనే ఈ సవాలులో పాల్గొన్నట్లు వెల్లడించారు ఆ దంపతులు. ఈ అనుభవాన్ని నమ్మకం, పట్టుదలకు సంబంధించిన అద్భుత పాఠంగా అభివర్ణించారు. తాము ఈ సవాలు ప్రారంభించినప్పుడు ఇద్దరు వ్యక్తులు, ఆ తర్వాత జట్టుగా మారాం..గెలిచేలా ఒకరికొకరం సహకారం అందించుకున్నాం..అది కాస్త గెలుపుకి దారితీసిందని చెబుతోంది ఈ జంట. ముమ్ముందు మరిన్నీ శారీరక సవాళ్లని చేపట్టాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ గెలుపు తమ పిల్లలైన యెరాయ్, మిరాయ్‌లను కూడా ప్రేరేపిస్తుందని సంతోషంగా చెబుతున్నారు ఈ దంపతులు.

రాప్తాడు నిందితుడికి తీవ్ర అనారోగ్యం..

బతికినంతకాలం దుర్భర జీవితమే..!?



రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన నిందితుడి ఆరోగ్యం విషమంగా మారింది. అనంతపురం ఆస్పత్రి వైద్యులు అతడికి పల్మనరీ ఎంబాలిజం సమస్య ఉన్నట్లు గుర్తించారు. మరోవైపు బెంగళూరు మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్యం మెరుగుపడుతోంది. ప్రస్తుతం నోటి ద్వారా ద్రవ ఆహారం తీసుకుంటోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దీఎ: ఎబజ్ఝుఎఅ శ్రీశ్రీశ్రీఅఝిశ్రీ ణవంఎ । 11 చీశీజ 2026 9:49 శ్రావీ శ్రాష్ట్రుతీవ: రాప్తాడు నిందితుడికి తీవ్ర అనారోగ్యం.. బతికినంతకాలం దుర్భర జీవితమే..!? రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై ఎలక్ట్రికల్ రంపంతో దాడి చేసిన నిందితుడు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు అనంతపురం ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. పోలీసు కాల్పుల్లో గాయపడిన నిందితుడి కుడికాలును ఇటీవల తొలగించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్న నిందితుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నట్లుగా వైద్యులు గుర్తించారు. రెండు రోజుల క్రితం ఆస్పత్రి బెడ్ పై నుంచి పడిపోవడంతో తీవ్రంగా గాయపడినట్లు చెబుతున్నారు. ఆస్పత్రి వైద్యులు సీటీ స్కాన్ నిర్వహించగా రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టినట్లుగా గుర్తించారని సమాచారం. దీనిని వైద్యపరిభాషలో పల్మనరీ ఎంబాలిజంగా చెబుతున్నారు. ఈ సమస్యతో బాధపడే వారికి ప్రాణాపాయం ఉంటుందని అంటున్నారు. ూతీఅటఅఝిశ్రీ ×వశ్రీఅస్త్రవఅఎవ బంవఁూతీఅటఅఝిశ్రీ ×వశ్రీఅస్త్రవఅఎవ బంవం ూశ్రీంశీ =ముఎ – అనంతపురం వైసీపీ మేయర్.. కూటమి పక్కా ప్లానింగ్, ఆ ఒక్కరినీ లాగేస్తారా?! విద్యార్థిపై దాడి అనంతరం నిందితుడిని కాల్చి చంపాలని ప్రజలు డిమాండ్ చేశారు. అయితే అతడి పాపం ఊరకే పోదన్నట్లు ప్రస్తుతం దుర్భర పరిస్థితిని అనుభవిస్తున్నట్లుగా వ్యాఖ్యానిస్తున్నారు. అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నిందితుడు పోస్ట్ ఆపరేషన్ కాంప్లికేషన్స్ ఎదుర్కుంటున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. సహజంగా శస్త్రచికిత్సలు జరిగిన తర్వాత కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని, కానీ నిందితుడు తీవ్రమైన పల్మనరీ ఎంబాలిజం బారిన పడటంతో ఆరోగ్యం విషమంగా మారిందని అంటున్నారు. ఈ సమస్య నుంచి అతడిని రక్షించేందుకు ప్రత్యేక చికిత్సలు చేస్తున్నట్లు చెబుతున్నారు. అతడి శరీరంలో ప్రవహిస్తున్న రక్తం చిన్నచిన్న గడ్డలుగా మారుతోందని, ఇలా ఏర్పడిన గడ్డలు ఊపిరితిత్తుల్లో చిక్కుకుపోతే రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడి గుండెపోటుకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ూశ్రీంశీ =ముఎ – రాప్తాడు బాలిక ఆరోగ్యంలో కీలక మార్పు.. ప్రాణాపాయం దాటినట్లే! ూఎజవతీఅంవఎవత్ నిందితుడు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలతో బతికిన అంత కాలం దుర్భర జీవితమే అనుభవించాల్సివుంటుందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. అభం శుభం తెలియని బాలికపై పాశవికంగా దాడి చేసిన నిందితుడిని విధి క్షమించలేదని తాజా పరిస్థితులు రుజువు చేస్తున్నాయని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు నిందితుడు దాడిలో గాయపడిన బాలిక బెంగళూరు మణిపాల్ ఆస్పత్రిలో కోలుకుంటోందని మంత్రి లోకేశ్ ఎక్స్ లో ట్వీట్ చేశారు. చికిత్సకు బాలిక ఆరోగ్యం సహకరిస్తోందని, రోజురోజుకు ఆమె పరిస్థితిలో మార్పు వస్తోందని మంత్రి లోకేశ్ వివరించారు. ప్రస్తుతం నోటి ద్వారా ద్రవ ఆహారం తీసుకుంటోందని, త్వరగా ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యే పరిస్థితి వచ్చిందని డాక్టర్లు చెబుతున్నారు. బాలిక ఆక్సిజన్ స్థాయి సాధారణంగా ఉందని, నోటిద్వారా ఆహారం తీసుకుంటున్నందున ఎన్జీ ట్యూబ్ ను తొలగించే అవకాశం ఉందని సమాచారం. అదేవిధంగా బాలిక గాయాలు తగ్గుతున్నాయని, భుజంలో కదలిక వచ్చిందని చెబుతున్నారు. మొత్తానికి బాలిక క్షేమ సమాచారం అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి పేదవారికి చేయూత పింఛన్లు..



ఆసిఫాబాద్, జిల్లాలో అర్హులైన ప్రతి పేదవారికి చేయూత పింఛన్లు మంజూరు చేస్తామని కలెక్టర్ కె.హరిత స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ, ఆసిఫాబాద్ మండలంలోని గ్రామపంచాయతీల పరిధిలోని లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో చేయూత పింఛన్ల కోసం మొత్తం 9,466 దరఖాస్తులు అందగా, వాటిలో 8,540 మంది అర్హులుగా గుర్తించినట్లు వెల్లడించారు. మిగిలిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు.సమాజంలోని నిరుపేదలు, బలహీనవర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే చేయూత పింఛన్ల పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గతంలో ప్రజావాణి కార్యక్రమానికి పింఛన్ల మంజూరు కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చేవని, అర్హులకు పింఛన్లు అందించడం ద్వారా అలాంటి దరఖాస్తుల సంఖ్య తగ్గుముఖం పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నిరంతర ప్రక్రియగా పింఛన్ల మంజూరు

ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ.. చేయూత పింఛన్ల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు ఈ పథకం ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు. రోజువారీ కనీస అవసరాలు తీర్చుకోవడంతో పాటు ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు పింఛన్లు ఆర్థికంగా అండగా నిలుస్తాయని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, డీపీఎం రామకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్దే అనిల్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బీబీసీకి ఎదురుదెబ్బ..

ట్రంప్ పరువు నష్టం కేసుకు గ్రీన్ సిగ్నల్!

తన ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేశారంటూ బీబీసీపై డొనాల్డ్ ట్రంప్ వేసిన పరువు నష్టం కేసును కొనసాగించేందుకు ఫ్లోరిడా ఫెడరల్ కోర్టు అనుమతించింది. కేసును కొట్టివేయాలన్న బీబీసీ అభ్యర్థనను తిరస్కరించింది. అయితే ట్రంప్ ఆరోపణలు నిజమని కోర్టు నిర్ధారించలేదు. వాటిని ఆయన నిరూపించాల్సి ఉంది. డిసెంబర్ 11లోగా ట్రంప్ డిపోజిషన్‌కు హాజరుకావాలని ఆదేశించింది. దీఎ: ఎబజ్ఝుఎఅ ణవంఎ । 11 చీశీజ 2026 10:05 శ్రావీ శ్రాష్ట్రుతీవ: బీబీసీకి ఎదురుదెబ్బ.. ట్రంప్ పరువు నష్టం కేసుకు గ్రీన్ సిగ్నల్! అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మీడియా సంస్థ బీబీసీ మధ్య న్యాయపోరాటం మరో మలుపు తిరిగింది. తన ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి ప్రజలకు తప్పుడు సందేశం ఇచ్చారంటూ ట్రంప్ వేసిన పరువు నష్టం కేసును కొనసాగించేందుకు ఫ్లోరిడా ఫెడరల్ కోర్టు అనుమతించింది. దీంతో ఈ కేసును మొదట్లోనే కొట్టివేయాలన్న బీబీసీ ప్రయత్నం ఫలించలేదు. 2021 జనవరి 6న అమెరికా క్యాపిటల్ భవనంపై ట్రంప్ మద్దతుదారులు దాడి చేసిన రోజున ఆయన చేసిన ప్రసంగమే ఈ వివాదానికి కారణం. 2024 అధ్యక్ష ఎన్నికలకు ముందు బీబీసీ ప్రసారం చేసిన 'పనోరమా' డాక్యుమెంటరీలో ఆ ప్రసంగానికి సంబంధించిన రెండు వేర్వేరు భాగాలను కలిపి చూపించారు. ఈ రెండు వ్యాఖ్యల మధ్య దాదాపు 55 నిమిషాల వ్యవధి ఉంది. వాటిని ఒకే వీడియోగా చూపించడంతో ట్రంప్ హింసకు పిలుపునిచ్చినట్లు అర్థం వచ్చేలా ఉందని ఆయన ఆరోపించారు. ూశ్రీంశీ =ముఎ – ట్రంప్ పట్టుకొచ్చాడు.. అతడు వచ్చాడంటే 'హెచ్1బీ'లకు మూడినట్టే? ఈ ఎడిటింగ్‌పై విమర్శలు రావడంతో బీబీసీ గతంలోనే ట్రంప్‌కు క్షమాపణ చెప్పింది. అయితే తమ తప్పును అంగీకరించినంత మాత్రాన పరువు నష్టం జరిగిందనే ఆరోపణను అంగీకరించినట్లు కాదని సంస్థ వాదిస్తోంది. ఈ నేపథ్యంలో కేసును కొట్టివేయాలంటూ కోర్టును ఆశ్రయించింది. తాజాగా జడ్జి జెఫ్రీ కుంట్జ్ ఆ వాదనను పూర్తిగా అంగీకరించలేదు. రెండు వ్యాఖ్యల మధ్య అంతటి వ్యవధి ఉన్నప్పుడు వాటిని కలిపి చూపించడం సాధారణ ఎడిటింగ్‌గా చూడలేమని అభిప్రాయపడ్డారు. ట్రంప్ చేసిన ఆరోపణలను విచారణకు తీసుకెళ్లడానికి తగిన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు.

చీపురుపల్లి టీడీపీలో టెన్షన్.. టెన్షన్..



స్థానికంలో బొత్స దూకుడు చీపురుపల్లిలో స్థానిక ఎన్నికల ఫలితాలు టీడీపీకి సవాల్‌గా మారా యి. గరివిడి, గుర్ల మండలాల్లో వైసీపీ జడ్పీటీసీ స్థానాలు గెలుచు కోవడంతో పాటు, ఎంపీటీసీ స్థానా ల్లోనూ ప్రభావం చూపింది. మరోవై పు బొత్స సత్యనా రాయణ వ్యూహా లతో వైసీపీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుండగా, ఎమ్మెల్యే కళా వెంకటరావుకు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడం సవాల్‌గా మారిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీఎ: ఎబజ్ఝుఎఅ ణవంఎ । 11 చీశీజ 2026 10:05 శ్రావీ శ్రాష్ట్రుతీవ: చీపురుపల్లి టీడీపీలో టెన్షన్.. టెన్షన్.. స్థానికంలో బొత్స దూకుడు విజయనగరం జిల్లాలో అత్యంత కీలకమైన చీపురుపల్లి నియోజకవర్గంలోని రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. సీనియర్ నేత, మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో శాసనమండలి విపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ బలపడుతున్న సంకేతాలు అధికార టీడీపీని ఆందోళనకు గురిచేస్తున్నట్లు చెబుతున్నారు. స్థానిక ఎన్నికల ఫలితాల్లో అధికార పార్టీకి దీటుగా విపక్షం మెరుగైన ఫలితాలు సాధించడాన్ని టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. అంతేకాకుండా పంచాయతీ ఎన్నికల్లో కొన్నిచోట్ల విపక్షానిదే పైచేయి అన్నట్లు సాగుతున్న ప్రచారం టీడీపీ నేతలను ఒత్తిడికి లోనవుతున్నట్లు చెబుతున్నారు. రాష్ట్రంలో 96 శాతం మేర విజయాలు నమోదు చేసిన టీడీపీ చీపురుపల్లి నియోజకవర్గంలో మాత్రం ఆ స్థాయిలో రాణించలేక పోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనికి కారణాలు ఏంటన్న విషయమై అధిష్టానం కూడా ఆరా తీస్తుందన్న సమాచారం పార్టీ నేతలను టెన్షన్ కు గురిచేస్తోందని చెబుతున్నారు. 'అధ్యక్ష పదవే' యువతకు ఇచ్చేయండి .. సాయిరెడ్డి పై మీమ్స్.. ! చీపురుపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే కళా వెంకటరావు తొలిసారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత ఎన్నికల్లో అనూహ్యంగా చీపురుపల్లి టికెట్ దక్కించుకున్న ఆయన తన ప్రత్యర్థి, సీనియర్ బొత్సను సుమారు 11 వేల ఓట్ల తేడాతో ఓడించారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో స్థిరపడాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. ఈ ఆలోచనతోనే స్థానిక ఎన్నికల్లో గరివిడి మండల జడ్పీటీసీ అభ్యర్థిగా కోడలు కిమిడి సంధ్యను పోటీకి పెట్టారు. అయితే ఆమె ఓడిపోవడమే కాకుండా, ఆ మండలంలో మెజార్టీ ఎంపీటీసీ స్థానాల్లోనూ టీడీపీ పరాజయమే మూటగట్టుకుంది.

స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బంది ఏర్పాట్లు

పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి
-- కలెక్టర్ మహేష్ కుమార్...
నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు -- ఎస్పీ రాహుల్ మీనా...



అమలాపురం, నవంబర్ 12 జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షలో నామినేషన్లు, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్షించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలని, నామినేషన్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రక్రియను వీడియోగ్రఫీ చేయించాలని సూచించారు.
గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడత పోలింగ్ నవంబర్ 26న, రెండో విడత నవంబర్ 29న, మూడో విడత డిసెంబర్ 2న జరగనుందని వెల్లడించారు. నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అభ్యర్థులను బెదిరించడం, నామినేషన్లకు అడ్డంకులు సృష్టించడం, ఘర్షణలకు పాల్పడటంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేసుకునేలా భద్రత కల్పిస్తామని తెలిపారు.ఏకగ్రీవ ఎన్నికలు స్వచ్ఛందంగా జరగాలని, ఎలాంటి ఒత్తిళ్లు, బెదిరింపులకు తావుండకూడదని అధికారులు స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్వో వి. సుబ్బారావు, సీపీఓ మురళీకృష్ణ, డీపీఓ శాంతికుమారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొబ్బరి వ్యర్థాలతో మహిళలకు ఉపాధి అవకాశాలు

బయోచార్ తయారీతో గ్రామీణ ఆర్థికాభివృద్ధి : కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం, నవంబర్ 12
కోనసీమలో కొబ్బరి వ్యర్థాలను సంపదగా మార్చే బయోచార్, పైరోలసిస్ సాంకేతికత ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు కొత్త ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో మహిళా సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ కొబ్బరి వ్యర్థాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలన్నారు. ఉత్పత్తుల తయారీతో పాటు నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్‌కు ప్రోత్సాహం అందించాలని సూచించారు.
కోనసీమ ప్రత్యేకతను ప్రతిబింబించేలా స్థానిక ఉత్పత్తులకు బ్రాండ్ గుర్తింపు కల్పించి, మార్కెట్ అవకాశాలను పెంచేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో డీఆర్డీఏ పీడీ డి. రాంబాబు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల పండుగకు ప్రభుత్వ ధరల కానుక!

- రూ.100కే కిలో కందిపప్పు.. రూ.125కే లీటర్ పామాయిల్!
-రేషన్ కార్డుదారులకు భారీ ఊరట.. చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ



అమరావతి:క్రిస్మస్, సంక్రాంతి పండుగల వేళ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతూ సామాన్యులపై ఆర్థిక భారం పడుతున్న నేపథ్యంలో, రేషన్ కార్డుదారులకు తక్కువ ధరకే నిత్యావసర వస్తువులు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.మార్కెట్ ఇంటర్వెన్షన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చౌక ధరల దుకాణాల ద్వారా రాయితీ ధరలకు సరుకులు పంపిణీ చేయనున్నారు

ప్రభుత్వం ప్రకటించిన ధరలు ఇవే!
- కందిపప్పు -- కిలో రూ.100
- పామాయిల్ -- లీటరు రూ.125
- గోధుమ పిండి -- కిలో రూ.25

మూడు నెలల పాటు ప్రత్యేక పంపిణీ!
డిసెంబరు నుంచి వరుసగా మూడు నెలల పాటు ఈ రాయితీ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. పండుగల సమయంలో కుటుంబాలకు అవసరమైన సరుకులు తక్కువ ధరలకు అందుబాటులోకి రావడంతో పేదలకు కొంత ఆర్థిక వెసులుబాటు కలగనుంది.ఈ పథకం అమలుతో మూడు నెలల కాలానికి ప్రభుత్వంపై సుమారు రూ.300.60 కోట్ల ఆర్థిక భారం పడనుంది. ఈ మేరకు రాష్ట్ర సివిల్ సప్లయీస్ కమిషనర్, ప్రభుత్వ ఎక్స్-అఫీషియో కార్యదర్శి కె.కన్నబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.పండుగల వేళ సామాన్యులకు ధరల భారం తగ్గించి, నిత్యావసర సరుకులను అందుబాటు ధరల్లో అందించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం.

కొత్తపల్లి అభినవ్ కు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందన

యువ క్రికెటర్ గా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



కొత్తపేట, నవంబర్ 12.
ఢిల్లీ బౌలింగ్ అకాడమీకి ఎంపికైన ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన పదహారేళ్ళ యువ ఫాస్ట్ బౌలర్ కొత్తపల్లి అభినవ్ ను వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద గురువారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయస్థాయి క్రికెట్ శిక్షణకు కొత్తపేట నియోజకవర్గానికి చెందిన యువకుడు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.ఆల్రౌండ్ ట్రయల్స్ లో అద్భుత ప్రతిభ కనబరిచి ఢిల్లీ బౌలింగ్ అకాడమీకి ఎంపిక అవ్వడం ప్రతిభకు నిదర్శనమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కొత్తపేట నియోజకవర్గ ఖ్యాతిని, ర్యాలి గ్రామ కీర్తిని ప్రపంచవ్యాప్తం చేయాలని అభినవ్ ను ఆయన ఆశీర్వదించారు.

నేదునూరు గ్రామ నూతన ఎంపీటీసీలకు రావి ఫౌండేషన్ సత్కారం

గ్రామాభివృద్ధికి పార్టీలకు అతీతంగా సమష్టిగా కృషి చేయాలి -- రావి ఫౌండేషన్





అయినవిల్లి నవంబర్ 12: ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగంగా నేదునూరు గ్రామం నుంచి ఎంపీటీసీలుగా ఎన్నికైన శ్రీమతి పినిపే లక్ష్మి ఉమా మహేశ్వర రావు, శ్రీమతి బూసి విజయ నిర్మల చంద్రశేఖర్‌లను రావి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.రావి ఫౌండేషన్ కార్యదర్శి పాలగుమ్మి వెంకట కృష్ణ నేతృత్వంలో ఫౌండేషన్ సభ్యులు నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీల ఇళ్లకు వెళ్లి, వారికి శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కార్యదర్శి పాలగుమ్మి వెంకట కృష్ణ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని నూతన ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.అలాగే, అయినవిల్లి మండల పరిషత్ అధ్యక్ష (వీఎ్రా) పదవికి పోటీలో ఉన్న ఎంపీటీసీ-1 శ్రీమతి పినిపే శ్రీలక్ష్మి ఉన్నత విద్యావంతురాలని పేర్కొంటూ, ఆమె ఎంపీపీగా విజయం సాధించి మండల స్థాయి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని రావి ఫౌండేషన్ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రావి ఫౌండేషన్ మెడికల్ ఇన్‌ఛార్జ్ జంగా నాగేశ్వరరావు, కంటి వైద్యులు పినిపే భూషణ్ వర్మ, ఫౌండేషన్ సభ్యులు వి.కె.ఆర్.ఎస్. శర్మ, అంగర శివ సాయి గౌడ్, కామన సాయి, సత్యవాడ మనోహర్, భావన పవన్ అర్జున్, ముక్కామల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

చట్టబద్ధమైన దత్తతే పిల్లలకు సురక్షితమైన భవిష్యత్తు

-- జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీ ఆర్. రాజేష్



నర్సాపురం నవంబర్ 12
జాతీయ దత్తత అవగాహన మాసం 2026 సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నర్సాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు అనాథ పిల్లల దత్తతపై ఆసుపత్రి వైద్యులకు మరియు సిబ్బంది , పేషెంట్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా
జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీ ఆర్. రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు చట్టబద్ధమైన దత్తత ప్రక్రియపై అవగాహన కల్పించారు. పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారు తప్పనిసరిగా కేంద్ర దత్తత వనరుల సంస్థ సి.ఎ. ఆర్.ఎ మరియు గుర్తింపు పొందిన ప్రత్యేక దత్తత సంస్థల ఎస్.ఎ. ఎ ద్వారా మాత్రమే దత్తత ప్రక్రియను చేపట్టాలని సూచించారు.
పిల్లలను దత్తత తీసుకోవడం అనేది ఒక పవిత్రమైన బాధ్యత అని, ప్రతి చిన్నారికి కుటుంబ ప్రేమ, ఆప్యాయత, రక్షణ మరియు మెరుగైన భవిష్యత్తును అందించడమే దత్తత యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సంతానాన్ని పొందడానికి ఎటువంటి అడ్డదారులు లేవు చట్టబద్ధమైన దత్తత ఒక్కటే సరైన మార్గం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మధ్యవర్తులు, అనధికార వ్యక్తులు లేదా సంస్థల ద్వారా పిల్లలను దత్తత తీసుకోవడం చట్టవిరుద్ధమని, అటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు
అలాగే, దత్తతకు సంబంధించిన రికార్డ్స్ పూర్తిగా ఉండాలి
ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. రాంబాబు, ఆర్.ఎం.ఓ డా లక్ష్మీ ప్రశాంతి,ఆసుపత్రి అభివృద్ధి కమిటి మెంబెర్ పి.నళిని , డా గణేష్ , డా చందన ప్రియాంక , డా నవీన , డా చరణ్ రాయ్, నర్సింగ్ సూపరింటెండెంట్ జ్యోతి, హెడ్ నర్స్ బాల నాగమ్మ , ఐసీటీసీ హెల్త్ కౌన్సిలర్ సైకాలజిస్ట్ జేసు ప్రసాద్ ప్రసాద్ బాబు , ప్రొటెక్షన్ ఆఫీస్ బి. నెహేమియ, సోషల్ వర్కర్ సునీత శాఖ అధికారులు, బాలల సంరక్షణ విభాగం సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీరువా తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలు దొంగిలించిన నిందితుడి అరెస్ట్

45.190 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం



అనకాపల్లి నవంబర్:12అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు మార్గదర్శకత్వంలో, సి.ఐ జి.ప్రేమ కుమార్ పర్యవేక్షణలో అనకాపల్లి టౌన్ పోలీసులు ఇంటి దొంగతనం కేసును చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 45.190 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.
అనకాపల్లి పట్టణం, గాంధీనగరం ప్రాంతానికి చెందిన మెల్లిపాక ప్రమీల ఇంటిలో గత ఆగస్టు నెలలో గుర్తుతెలియని వ్యక్తి బీరువా తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలను దొంగిలించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
ఈ క్రమంలో పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, అనకాపల్లి టౌన్ ఎస్.ఐ ఎ.వెంకటేశ్వరరావు గారు తన సిబ్బందితో కలిసి ఈ రోజు (12.11.2026) మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో అనకాపల్లి పట్టణంలోని సిటీ పబ్లిక్ స్కూల్ ఎదురుగా, లక్ష్మీదేవిపేట రైల్వే గేట్ రోడ్డు వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు.అరెస్టయిన నిందితుడి పోణకర్లపల్లి నాగేంద్రకుమార్ (25 సం॥)వృత్తి
శ్రీ మరిడమాంబ హెయిర్ స్టైల్ షాప్, చిన్నబాబు కాలనీ,
ప్రస్తుత నివాసం అంజయ్య కాలనీ, గాంధీనగరం, అనకాపల్లి పట్టణం.గుల్లిపల్లి గ్రామం, కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాల వివరాలు (మొత్తం 45.190 గ్రాములు):బంగారు నల్లపూసల తాడు -- 24.840 గ్రాములు.బంగారు నెక్లెస్ -- 8.500 గ్రాములు.బంగారు చైనుతో కూడిన లాకెట్ -- 6.420 గ్రాములు
బంగారు బ్రాస్లెట్ -- 3.140 గ్రాములు.బంగారు ఉంగరం -- 2.290 గ్రాములు.నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న అనంతరం చట్టపరమైన చర్యలు పూర్తి చేసి గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు.
ఈ కేసు ఛేదనలో అనకాపల్లి టౌన్ ఎస్.ఐ ఎ. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు ఎం.సముద్రం,ఆర్.పి.నాయుడు, మరియు టి.ఎస్.నాయుడు పాల్గొన్నారు. కేసును త్వరితగతిన ఛేదించి చోరీ సొత్తును రికవరీ చేసిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యురాలిగా నాగమణికి అవకాశం కల్పించాలి



విజయవాడ పశ్చిమ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో కో-ఆప్షన్ సభ్యురాలిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నగరాల కుల మాజీ కార్పొరేటర్ నాగోతి నాగమణికి అవకాశం కల్పించాలని నగరాల సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో గణనీయమైన ఓటు బ్యాంకు కలిగిన నగరాల సామాజిక వర్గానికి ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ నుంచి ఒకే ఒక్క కార్పొరేటర్ టికెట్ కేటాయించారని ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడంతో సామాజిక వర్గంలో ఆనందం వ్యక్తమవుతోందని వారు తెలిపారు. అయితే పశ్చిమ నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న నగరాలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని కో-ఆప్షన్ సభ్యుల నియామకంలో నగరాల సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గతంలో కార్పొరేటర్‌గా పనిచేసిన అనుభవం ఉన్న నాగోతి నాగమణిని కో-ఆప్షన్ సభ్యురాలిగా ఎంపిక చేయాలని కోరారు.ఈ విషయంపై విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి నగర మేయర్ రాధా బాబు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బుద్దా వెంకన్న, నాగుల్ మీరా, ఎంఎస్ బేగ్ తదితర పార్టీ ముఖ్య నాయకులు సానుకూలంగా ఆలోచించి నాగోతి నాగమణికి అవకాశం కల్పించాలని కోరారు.ఈ మేరకు నగరాల సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రతినిధులు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బుద్దా వెంకన్నను కలిసి తమ విజ్ఞప్తిని తెలియజేశారు. కో-ఆప్షన్ సభ్యురాలి పదవి ద్వారా బీసీ నగరాల సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని వారు కోరారు.

రాజేశ్వరి కి అభినందనలు వెల్లువ



విజయవాడ సెంట్రల్, ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ 65 డివిజన్ అభ్యర్థిని గా విజయం సాధించిన నేపథ్యంలో కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి కి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డివిజన్ ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. 65వ డివిజన్లో అత్యధిక మెజారిటీ 2504 ఓట్ల మెజారిటీతో గెలిచిన సందర్భంగా 65వ డివిజన్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. బుధవారం డివిజన్ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ నాయకులు మారుతి నగర్ గద్దె పూర్ణచంద్రరావు స్ట్రీట్, గోగినేని వారి వీధి, ఆంధ్ర బ్యాంక్ రోడ్, కుటుంబరావు స్ట్రీట్, పోతినేని వారి స్ట్రీట్, డివిజన్లో పలురోడ్డులో కార్యకర్తలు ఆనందంతో కేక్ కట్ చేసి శాలువా కప్పి వల్లభనేని సతీష్ కి రాజశ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ ఎన్నికల్లో తనను బలపరచి అత్యధిక ఓట్లు మెజారిటీ తో గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సహకారంతో నెరవేరుస్తామని స్పష్టం చేశారు. డివిజన్ ప్రజలు తమకు ఎటువంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో డివిజన్ ఇంఛార్జి వల్లభనేని సతీష్, ప్రెసిడెంట్ తోట పాండు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైయస్ జగన్‌ను కలిసిన అనంతపురం నూతన మేయర్ రమేష్ గౌడ్



తాడేపలి
అనంతపురం నగర మేయర్‌గా ఎన్నికైన సి. రమేష్ గౌడ్ తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మేయర్ రమేష్ గౌడ్‌ను వైయస్ జగన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం నగర ప్రజలు తనపై, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని రమేష్ గౌడ్‌కు వైయస్ జగన్ సూచించారు. ప్రజల పక్షాన నిలబడుతూ నగరాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు.అధికార కూటమి శ్రేణులు ఎన్ని కుట్రలు, ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడినా వాటికి వెరవకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన అనంతపురం నగర ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపైనా ఉందని పేర్కొన్నారు. అలాంటి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం లభించిందని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని రమేష్ గౌడ్‌ను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మేయర్‌గా అవకాశం కల్పించిన వైయస్ జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, శ్రేణులు, అనంతపురం నగర ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. తనకు లభించిన అవకాశాన్ని బాధ్యతగా భావించి, ప్రజల సమస్యల పరిష్కారానికి, నగరాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులు కూడా వైయస్ జగన్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనంత వెంకట్రామిరెడ్డి, సాకే శైలజానాథ్, తలారి రంగయ్య, నరేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం,రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు--2026లో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను ప్రతి ఎన్నికల అధికారి తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఉయ్యూరు డివిజన్ పరిధిలోని స్టేజ్--1 రిటర్నింగ్ అధికారులు, స్టేజ్--2 రిటర్నింగ్ అధికారులు కు బుధవారం మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాల యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ ఏర్పాట్లు, బ్యాలెట్ బాక్సుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో తప్పనిసరిగా డిజిటల్ క్లాక్ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత గడువు ప్రకారం సాయంత్రం 5 గంటలలోపు మాత్రమే నామినేషన్లను స్వీకరించాలన్నారు. ప్రభుత్వ సెలవు దినాలు ఉన్నప్పటికీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తప్పనిసరిగా కొనసాగించాలని స్పష్టం చేశారు.నామినేషన్ పత్రాల ప్రాథమిక పరిశీలన అత్యంత కీలకమైన ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ దశలోనే అభ్యర్థులు సమర్పించిన పత్రాల్లో ఉన్న చిన్నచిన్న పొరపాట్లు, లోపాలను గుర్తించి, నిబంధనలకు అనుగుణంగా వాటిని సరిచేసు కునేందుకు అవసరమైన సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను మాత్రమే నిబంధనల ప్రకారం తిరస్కరించాలని, చిన్నచిన్న సాంకేతిక పొరపాట్ల కారణంగా అభ్యర్థులు అనవసరంగా ఇబ్బందులు పడకుండా ఎన్నికల నియమావళి పరిధిలో సాధ్యమైనంత వరకు సహకరించాలని అధికారులకు సూచించారు. ఏజెంట్ల విద్యార్హతలు లేదా వృత్తి వంటి అంశాలను అనవసరంగా పరిగణనలోకి తీసుకోకుండా, నిబంధనల ప్రకారం వారి అర్హత, గుర్తింపు, ఇతర అవసరమైన వివరా లను పరిశీలించి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లకు కేటాయించిన స్థానాలు, వారి విధులపై ముందుగానే స్పష్టత కల్పించాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉదయం 6.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే పోలింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో, నిర్ణీత సమయంలో ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూ రు డివిజన్ పరిధిలోని ఎన్నికల అధికారులు, స్టేజ్--1 రిటర్నింగ్ అధికారులు,, డీఎల్‌పీవో, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఎంపీడీవో కార్యాలయాల ఎన్నికల కేస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

-జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



విజయవాడ, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బుధవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం, జాతీయ సమైక్యత కోసం చూపిన నిబద్ధత చిరస్మరణీయమని తెలిపారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో జీవించాలన్న ఆయన సందేశం నేటికీ ఎంతో ప్రాసంగికమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని విశ్వసించిన మౌలానా ఆజాద్, దేశంలో విద్యా రంగ అభివృద్ధికి పునాదులు వేశారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మన్నం నరసింహం, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ ఎన్.అరవింద్, సీనియర్ అసిస్టెంట్ ఎం.మణికుమార్,

జూనియర్ అసిస్టెంట్ జి.నిర్మల కుమారి, సిబ్బంది ఎస్.దివ్య, అబ్దుల్ రహిమాన్, ఉర్దూ అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది భారత వ్యతిరేక వైఖరి: కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక 'భారత్ సమ్మిట్'పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ నిధులతో కాంగ్రెస్ కార్యక్రమమైన భారత్ సమ్మిట్‌ను ఎలా నిర్వహిస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాదు దేశంపై విషం చిమ్మే వ్యక్తులకు వేదిక కల్పించడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు.ఇది భారత వ్యతిరేక సమ్మిట్ అని, కాంగ్రెస్ పార్టీ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీకి ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. దేశానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకునేందుకే ఈ సమ్మిట్ ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు.సమ్మిట్ పేరుతో భారత్‌పై దాడి చేసే కుట్రలు చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. అంతేకాదు దేశ అభివృద్ధిని రాహుల్ గాంధీ ఎన్నడూ హర్షించలేదని ఆయన మండిపడ్డారు.

సోనియాపై వ్యాఖ్యలు..
కంగనాకు జగ్గారెడ్డి కౌంటర్



హైదరాబాద్: బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌పై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కంగనా ఒక నటి మాత్రమేనని, రాజకీయ నాయకురాలు కాదని వ్యాఖ్యానించారు. ఎవరో రాసిచ్చిన డైలాగులు చెప్పడం తప్ప ఆమెకు రాజకీయాలు, నాయకుల చరిత్ర గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. సోనియా గాంధీ చరిత్రను తెలుసుకున్న తర్వాతే మాట్లాడాలని హితవు పలికారు. మరోవైపు సోనియా గాంధీ జీవిత చరిత్రను సినిమాగా తెరకెక్కించే ఆలోచనలో ఉన్నట్లు జగ్గారెడ్డి ప్రకటించారు.గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి.. కంగనా రనౌత్ వ్యాఖ్యలపై స్పందించారు. ఆమెకు చరిత్ర తెలియదని, అన్నీ తెలిసినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎవరో చెప్పిన విషయాలను మాట్లాడటమే తప్ప సొంతంగా రాజకీయ అవగాహనతో వ్యాఖ్యలు చేయడం లేదని అన్నారు. చరిత్రను వక్రీకరించవద్దని సూచించారు.

ఇదే సమయంలో సోనియా గాంధీ జీవిత ప్రయాణాన్ని సినిమాగా తెరకెక్కించాలనే తన ఆలోచనను జగ్గారెడ్డి వెల్లడించారు. ఆమె జీవిత చరిత్ర పుస్తక రూపంలో రావడం తనకు ఆసక్తి కలిగించిందని, దాన్ని సినిమాగా తీస్తే బాగుంటుందని భావించినట్లు చెప్పారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటానన్నారు. పార్టీలోని నాయకుల నుంచి నైతిక మద్దతు తీసుకుని, ఆర్థిక సహకారాన్ని స్థానికంగా ఉన్నవారి నుంచి సమీకరిస్తానని తెలిపారు.

డిసెంబర్ 9న సినిమా ప్రారంభం?

డిసెంబర్ 9న సినిమా ప్రారంభించి, తదుపరి సోనియా గాంధీ పుట్టినరోజు నాటికి పూర్తి చేయాలనే ఆలోచన ఉందని జగ్గారెడ్డి చెప్పారు. అయితే దీనిపై సీఎం, పీసీసీతో చర్చించిన తర్వాతే అధికారిక ప్రకటన చేస్తానని స్పష్టం చేశారు. అలాగే, సోనియా గాంధీ రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూడుసార్లు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా అప్పటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు ప్రత్యేకమైనవని, ప్రజల కోసం పదవులను సైతం వదులుకున్న చరిత్ర ఉందని వ్యాఖ్యానించారు.

ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రాన్ని ఇచ్చినప్పటికీ దాని గురించి గొప్పలు చెప్పుకోకుండా ఉండటమే తమ నాయకత్వ విధానమని జగ్గారెడ్డి అన్నారు. ఈ రోజుల్లో చిన్న విషయాలకే ప్రచారం చేసుకుంటున్నారని, కానీ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ దాన్ని వ్యక్తిగత ఘనతగా ప్రచారం చేసుకోలేదని వ్యాఖ్యానించారు.


ముంబైలో బాంబు బెదిరింపుల కలకలం

ముంబై: ముంబైలోని పలు ప్రాంతాల్లో బాంబు పేలుళ్లు జరుపుతామంటూ గురువారం ఓ బెదిరింపు ఈ-మెయిల్ రావడంతో కలకలం రేగింది. ముంబై విమానాశ్రయం, మేయర్ కార్యాలయం, బాలీవుడ్ నటుడు, మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ నివాసం 'జల్సా', పంజాబ్ నేషనల్ బ్యాంక్ (ప్రాచీదీ) శాఖలను లక్ష్యంగా చేసుకుని ఈ బెదిరింపులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఉదయం 10.52 గంటలకు వచ్చిన ఈ-మెయిల్‌లో మధ్యాహ్నం 1.11 గంటలకు బ్యాంకులో పేలుడు జరుగుతుందని పేర్కొన్నారు. అందులో నవంబర్ 27, డిసెంబర్ 31 తేదీలను ప్రస్తావిస్తూ.. ఈ బాంబు బెదిరింపులు చేశారు. మహాలక్ష్మి స్టేడియం, ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు పలు కీలక ప్రాంతాలు కూడా వారి టార్గెట్‌గా ఉన్నట్లు అందులో పేర్కొన్నారు. ఖలిస్థాన్, 'ఖలిస్థాన్ నేషనల్ ఆర్మీ' అనే సంస్థ పేర్లను కూడా ఈ సందేశంలో ప్రస్తావించారు.

జనసేన మూకల అనుచిత వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు

విజయవాడ: జనసేన మూకల జుగుప్సాకర వ్యాఖ్యలపై సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది వైఎస్సార్‌సీపీ. ఈ మేరకు జనసేన మూకల అనుచిత వ్యాఖ్యలకు సంబంధించి ఆడియో, వీడియోలను సైబర్ క్రైం పోలీసులకు అందజేశారు వైఎస్సార్‌సీపీ నేతలు. సైబర్‌క్రైమ్ పోలీసుల్ని కలిసి ఫిర్యాదు చేసిన వైఎస్సార్‌సీపీ నేతల్లోఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు దొడ్డ అంజి రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు మీడియాతో మాట్లాడారు. దొడ్డా అంజిరెడ్డి మాట్లాడుతూ.. ' జనసేన నేతలు మా పార్టీ అధినేతపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ విషయంలో స్పందించవద్దని జగన్ ఆదేశించారు. కానీ ట్విటర్ స్పేస్ లో 350 మంది జనసేన నేతలు ఇష్టానుసారం మాట్లాడారు. సైబర్‌క్రైమ్ పోలీసులకు వీడియో, ఆడియో ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు.



దేవినేని అవినాష్, మాట్లాడుతూ.. 'జనసేన పార్టీ వ్యక్తులు జగన్ కుటుంబ సభ్యులపై మాట్లాడిన తీరు ఆక్షేపనీయం. కేవలం ఫిర్యాదు మంత్రమే కాకుండా పూర్తి ఆధారాలు సమర్పించాం. ట్విట్టర్ స్పేస్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి ఆధారాలు ఇచ్చాం. వాళ్లను అరెస్టు చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. హోస్ట్ చేసిన వారి వివరాలు మొత్తం అందించాం. మహిళల పట్ల తప్పు జరిగితే ఊరుకోం అని ప్రభుత్వ పెద్దలు మాట్లాడుతారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు రక్షణ కరువైంది. సినిమా డైలాగులు చెప్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మీకు చిత్తశుద్ధి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి' అని పేర్కొన్నారు.మల్లాది విష్ణు మాట్లాడుతూ.. 'ట్విటర్ స్పేస్‌లో వైఎస్ జగన్‌పై అసందర్భంగా జనసేన నేతలు మాట్లాడారు. ఆర్గనైజ్డ్ గా మా పార్టీ అధినేతపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు.

పూర్తి వీడియో, ఆడియో ఆధారాలు సమర్పించాం. మా పార్టీ సోషల్ మీడియా నేతలపై గతంలో అకారణంగా 800 పైగా కేసులు పెట్టారు. ట్విటర్ స్పేస్‌లో జనసేన మూకల అనుచిత వ్యాఖ్యలపై 24 గంటల్లో చర్యలు తీసుకోకుంటే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం' అని హెచ్చరించారు

సోనియా ఆత్మకథపై పి. వి. నరసింహారావు
మనవడు తీవ్ర విమర్శలు



హైదరాబాద్, నవంబర్12: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'పుస్తకం 'అబద్ధాల మూట' అని భారత మాజీ ప్రధాని పి. వి. నరసింహారావు మనవడు, తెలంగాణ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్. వి. సుభాష్ అభివర్ణించారు. ఈ పుస్తకంలో దేశానికి, కాంగ్రెస్ పార్టీకి పి. వి. నరసింహారావు చేసిన సేవలను ఉద్దేశపూర్వకంగానే ఆమె విస్మరించారని ఆరోపించారు. అయితే ఇదేమీ తమకు పెద్దగా ఆశ్చర్యాన్ని కలిగించలేదని అన్నారు. తమ కుటుంబ సభ్యులను ప్రముఖంగా చూపించడం కోసం.. పార్టీలోని సొంత నాయకులను విస్మరించడం, వారిని కించపరచడం గాంధీ ఫ్యామిలీకి అలవాటేనని తెలిపారు.

వేధింపులపై ప్రశ్నించినందుకు యువతిని రైలు నుంచి తోసేసిన ప్రయా

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలకు పితామహుడు, దక్షిణ భారత దేశం నుంచి ప్రధాని పదవిని చేపట్టిన తొలి వ్యక్తి పి. వి. నరసింహారావు అని గుర్తింపునకు అర్హులని ఎన్. వి. సుభాష్ స్పష్టం చేశారు. ఆయన లేకుంటే భారత్ సంస్కరణలను సాధించగలిగేదా? అని ప్రశ్నించారు. అయితే మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను గౌరవిస్తానని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా ఎన్ని విమర్శలు ఎదురైనా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా తీసుకొచ్చి.. ఆర్థిక సంస్కరణలకు మద్దతు ఇచ్చింది పి. వి. నరసింహారావు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి, దేశానికి సేవ చేసిన మాజీ ప్రధాని, భారతరత్న పి. వి. నరసింహారావును సోనియా గాంధీ ఎందుకు గుర్తించడం లేదంటూ ఎన్. వి. సుభాష్ సందేహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ మరణానంతరం కాంగ్రెస్ పార్టీని చెక్కుచెదరకుండా ఉంచడంలో పి.వి కీలక పాత్ర పోషించారని వివరించారు. సోనియా ఆత్మకథలో ఎమర్జెన్సీ కాలంతోపాటు కేంద్రంలో గాంధీ కుటుంబం అధికారంలో ఉన్న సమయానికి సంబంధించిన చారిత్రక తప్పిదాలు ఉన్నాయని తెలిపారు.

2024లో దివంగత మాజీ ప్రధాని పి. వి. నరసింహారావు సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి.. ఆయనకు భారతరత్నను ప్రకటించిందని ఎన్.వి.సుభాష్ గుర్తు చేశారు.

వల్లభనేని వంశీకి యార్లగడ్డ వెంకట్రావ్ సవాల్
గెలిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా!

గన్నవరం, నవంబర్12: స్థానిక జడ్పీటీసీ పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు సిద్ధమా? అని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి గన్నవరం ఎమ్మెల్యే, టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావ్ సవాల్ చేశారు. నువ్వే నేరుగా టీడీపీ అభ్యర్థిపై జడ్పీటీసీగా పోటీకి దిగాలని సదరు మాజీ ఎమ్మెల్యేకు సూచించారు. ఈ ఎన్నికల్లో నువ్వు గెలిస్తే.. తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. రాజకీయాలు కూడా వదిలేస్తానని స్పష్టం చేశారు. పరిషత్ ఎన్నికల్లో గన్నవరం జడ్పీటీసీ స్థానం వైసీపీ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ స్థానిక నేత వల్లభనేని వంశీ అనుసరిస్తున్న వైఖరిపై మండిపడ్డారు.

గురువారం గన్నవరంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నోటికి వచ్చినట్లు మాట్లాడారంటూ వల్లభనేని వంశీపై నిప్పులు చెరిగారు. టీడీపీలో గెలిచి.. వైసీపీలోకి దూకిన నువ్వా నీతులు చెప్పేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నవరం వైసీపీ ఇన్‌ఛార్జి పదవి కోసం టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు భార్యను దూషించిన చరిత్ర నీదంటూ నిప్పులు చెరిగారు. మొన్న ప్రజలు నీకు బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెట్టారని వంశీకి ఎమ్మెల్యే వెంకట్రావ్ చురకలంటించారు. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న నువ్వు ఇప్పుడు ఒక్క గెలుపుతో రంకెలు వేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదృష్టవశాత్తు గెలిచినందుకు సంబరాలు అంటున్నావని తెలిపారు. మొత్తంగా గన్నవరం నియోజకవర్గంలో చూస్తే కూటమికే ఎక్కువ శాతం ఓట్లు వచ్చాయని వివరించారు.మీ లాగా తాను డబ్బులు ఉన్నవారికి సీట్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. బూత్ ఏజెంట్ సతీమణికి ఎంపీపీగా అవకాశం ఇచ్చానని పేర్కొన్నారు. అలాగే నగదు లేని నలుగురిని ఎంపీపీలు చేశానని చెప్పారు. తాను ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానని... తన సొంత డబ్బునే ఖర్చు పెడుతున్నానని వివరించారు. మాజీ ఎమ్మెల్యే హైదరాబాద్‌లో ఉంటూ.. ఐదు నెలలకి ఒకసారి గన్నవరం నియోజకవర్గానికి వచ్చే వారని అన్నారు. తనపై సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లుగా ట్రోలింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది యూట్యూబర్లు ఫోన్ పేలు, డైమండ్ రింగ్‌లు తీసుకుంటున్నారని తెలిపారు. అక్రమ మైనింగ్ చేసి కోట్ల రూపాయిలు దోచిన కంట్రిబ్యూటర్లు కూడా ఉన్నారని చెప్పారు.తప్పు చేయకుండా తన ఆత్మగౌరవం దెబ్బ తీస్తే చూస్తూ ఊరుకోనంటూ రాజకీయ ప్రత్యర్థులకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ వార్నింగ్ ఇచ్చారు. గన్నవరంలో జడ్పీటీసీ ఓటమిపై అధిష్టానం తనపై చర్యలు అంటూ రాస్తున్నారంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాను ఎప్పుడూ తప్పు చేయలేదు, కుట్రలు చేయలేదు, దందాలు చేయలేదని స్పష్టం చేశారు. వాస్తవాలు తెలుసుకుని వార్తలు రాయాలని ఈ సందర్భంగా మీడియాకు ఆయన విజ్ఞప్తి చేశారు.



తాను ప్రజల మనసు గెలుచుకుని ఈ స్థాయికి వచ్చానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. అయితే గన్నవరంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న పరిణామాలు, చర్చలు తనకు బాధ కలిగించాయని అన్నారు. తనకు సంస్కారం తెలుసు కాబట్టి కొన్ని హద్దుల్లో మాట్లాడుతున్నానని కుండ బద్ధలు కొట్టారు. తన నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు సొంత డబ్బుతో చేశానని గుర్తు చేశారు. తనకు అవమానాలు, విమర్శలు కొత్త కాదని అన్నారు.దశాబ్ద కాలంగా తాను గన్నవరంలో ఏం చేశానో అభిమానులు, కార్యకర్తలందరికీ తెలుసునని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. దేనికైనా పద్ధతులు ఉంటాయని.. ఎవడూ పడితే వాడు ఏదోకటి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. గన్నవరంలో 63 ఓట్లతో బీజేపీ జడ్పీటీసీ సభ్యులు ఓడిపోతే అవతల పక్షం పొంగిపోతుందని ఆరోపించారు.



ఈసారి 7 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థలకు భారత ఆర్థిక వ్యవస్థపై నమ్మకం పెరుగుతోంది. కొన్ని ఇబ్బందులు ఉన్నా భారత జీడీపీ వృద్ధి రేటు ఈ ఆర్థిక సంవత్సరం(2026-27) లో ఏడు శాతం మేర పెరిగే అవకాశం ఉందని 'మూడీస్ రేటింగ్స్' బుధవారం విడుదల చేసిన ఒక నివేదికలో తెలిపింది. ఇదే సంస్థ గతంలో భారత జీడీపీ వృద్ధి రేటును 6.5 శాతంగా అంచనా వేసింది. ఐఎంఎఫ్, ఏడీబీ, ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ సంస్థలు కూడా ఇటీవల తమ నివేదికల్లో ఈ ఆర్థిక సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థ ఏడు శాతం వృద్ధి రేటు నమోదు చేసే అవకాశం ఉందని తెలిపాయి. ఆర్బీఐ, ఓఈసీడీలు మాత్రం వృద్ధి రేటు 7.1 శాతం వరకు ఉండే అవకాశం ఉందని తెలిపాయి.కలిసొచ్చే అంశాలు: జోరందుకున్న వినియోగం, గాడిన పడుతున్న ప్రైవేటు పెట్టుబడులు, పటిష్ఠంగా ఉన్న స్థూల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వృద్ధి అంచనాలను పెంచుతున్నట్టు మూడీస్ తెలిపింది.

రిస్కులూ ఉన్నాయి: భారత ఆర్థిక వ్యవస్థకు ఇప్పటికీ కొన్ని ముప్పులు పొంచి ఉన్నట్టు మూడీస్ తెలిపింది. ముఖ్యంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఆర్బీఐ వడ్డీ రేట్లు మరింత పెంచక తప్పని పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. దీంతో ప్రైవేటు పెట్టుబడుల జోరుకు బ్రేక్ పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఎల్‌నినో దెబ్బతో వరుణుడు కరుణించకపోవడం భారత ఆర్థిక వ్యవస్థకు పొంచి ఉన్న మరో ముప్పు అని తెలిపింది. దీంతో వ్యవసాయ ఉత్పత్తి నీరసించి గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్, వినియోగం తగ్గే ప్రమాదం ఉందని అంచనా వేసింది.

క్యూ2లో 7.8 శాతం: ఎస్‌బీఐ రీసెర్చ్ ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికంలో (క్యూ2) జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతానికి చేరుకోవచ్చని ఎస్‌బీఐ రీసెర్చ్ ఈమధ్యనే అంచనాలు విడుదల చేసింది. జోరు మీద ఉన్న తయారీ, సేవల రంగాలు, పెరిగిన కంపెనీల లాభాలు, బ్యాంకుల రుణ వితరణ ఇందుకు దోహదం చేస్తాయని పేర్కొంది.

బ్యాంక్ శాఖల ద్వారా నగదు
బదిలీకి కొత్త నిబంధనలు



ముంబై: దేశంలో బ్యాంకుల ద్వారా వ్యక్తుల మధ్య జరిగే చిన్న చిన్న నగదు బదిలీలను ఆర్బీఐ సులభతరం చేసింది. దీనికి సంబంధించి ఆర్బీఐ (దేశీయ నగదు బదిలీ) ఆదేశాలు, 2026 పేరుతో ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు బుధవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు ఆర్బీఐ తెలిపింది. అయితే కార్డు టు కార్డు ద్వారా జరిగే నగదు బదిలీలు ఈ ఆదేశాల పరిధిలోకి రావని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు వలస కూలీలు, కార్మికులకు బాగా ఉపయోగపడతాయని భావిస్తున్నారు. అయితే అసాంఘిక శక్తులు ఈ సదుపాయాన్ని దుర్వినియోగం చేయకుండా అడ్డుకునేందుకు ఎవరి ఖాతాలోనైనా అసాధారణ స్థాయిలో నగదు డిపాజిట్ అవుతుంటే బ్యాంకులు వెంటనే దర్యాప్తు చేసి వాటి నిగ్గు తేల్చాలని స్పష్టం చేసింది.ఆర్బీఐ ఆదేశాల ప్రధాన అంశాలు: ఎలాంటి బ్యాంకు ఖాతా లేని వాక్ ఇన్ ఖాతాదారులు, నేరుగా బ్యాంకుల శాఖలకు వెళ్లి 'నెఫ్ట్' ద్వారా రూ.50,000 వరకు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేయవచ్చు. ఇలా నగదు బదిలీ చేసేటప్పుడు బ్యాంకులు వాక్ ఇన్ కస్టమర్, లబ్ధిదారుల గుర్తింపును నిర్ధారించుకోవాలి.

బ్యాంకు కరస్పాండెంట్లు, ఏటీఎంల ద్వారా కూడా వాక్ ఇన్ కస్టమర్లు లబ్ధిదారులకు నెలకు రూ.25,000 మించకుండా ఒక్కో లావాదేవీ ద్వారా రూ.5,000 వరకు నగదు బదిలీ చేయవచ్చు.

బ్యాంకులు తమ ఖాతాదారుల ఖాతాల నుంచి క్యాష్ పే ఔట్ ద్వారా, బ్యాంకు ఖాతాలేని లబ్ధిదారులకు ఏటీఎంలు, బిజినెస్ కరస్పాండెంట్లు లేదా ఇతర అధీకృత పేమెంట్ ఛానల్స్ ద్వారా నెలకు రూ.25,000 మించకుండా ఒక్కో లావాదేవీ ద్వారా రూ.10,000 వరకు నగదు బదిలీ చేయవచ్చు.

రోజూ అవకాడో, మామిడిపండ్లను తింటే గుండె పదిలం.. అధ్యయనంలో వెల్లడి..



రోజూ ఒక అవకాడో, ఒక కప్పు మామిడి పండ్లను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు కలుగుతుందని తాజా అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా మధుమేహానికి ముందు దశలో ఉన్న పెద్దలలో ఈ రెండు పండ్లను ఎనిమిది వారాల పాటు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తనాళాల పనితీరు మెరుగుపడడంతోపాటు, డయాస్టోలిక్ రక్తపోటు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ ప్రయోజనాలు పురుషుల్లో మరింత స్పష్టంగా కనిపించాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ మార్పులు శరీర బరువు పెరగకుండా, రోజువారీ కేలరీలను తీసుకోవడంలో పెద్దగా మార్పు లేకుండానే కనిపించాయి. అమెరికాలోని ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఇందులో ఒక మధ్యస్థ పరిమాణంలోని హాస్ అవకాడో, ఒక కప్పు తాజా మామిడి పండ్లను రోజూ తీసుకునేలా ఒక బృందానికి ఆహార ప్రణాళిక రూపొందించారు. మరో బృందానికి సమాన కేలరీలు కలిగిన పిండి పదార్థాల ఆహారాన్ని అందించారు. ఈ పరిశోధన వివరాలు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

మెరుగుపడే రక్తనాళాల ఆరోగ్యం..

అవకాడో, మామిడి పండ్లను తీసుకున్నవారిలో రక్తనాళాలు రక్తప్రసరణకు అనుగుణంగా విస్తరించే సామర్థ్యం గణనీయంగా పెరిగింది. దీనిని అంచనా వేయడానికి రక్తప్రవాహ ఆధారిత వ్యాకోచ పరీక్షను నిర్వహించారు. రక్తనాళాల లోపలి పొర పనితీరును అంచనా వేసే ఈ పరీక్షలో అవకాడో, మామిడి తీసుకున్న బృందంలో ఫలితం 6.7 శాతానికి పెరగ్గా, పోలిక కోసం ఎంపిక చేసిన బృందంలో 4.6 శాతానికి తగ్గింది. పురుషుల్లో రక్తపోటు మార్పులు కూడా కనిపించాయి. పోలిక బృందంలోని పురుషుల్లో కేంద్ర రక్తపోటు సగటున 5 పాయింట్లు పెరగ్గా, ఈ రెండు పండ్లు తీసుకున్నవారిలో సుమారు 1.9 పాయింట్లు తగ్గింది. గుండె కొట్టుకునే మధ్యలో విశ్రాంతి తీసుకునే సమయంలో ధమనుల్లో ఉండే ఒత్తిడిని డయాస్టోలిక్ రక్తపోటు సూచిస్తుంది. ఇది అధికంగా ఉంటే గుండె, రక్తనాళాలపై అదనపు భారం పడుతుంది. ఈ పండ్లు తీసుకున్నవారిలో పీచు పదార్థాలు, విటమిన్ సి, మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఎక్కువగా అందాయి. మూత్రపిండాల పనితీరును అంచనా వేసే ఈజీఎఫ్ఆర్ సూచికలోనూ కొన్ని మెరుగుదలలు కనిపించాయి. అయితే కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర, వాపు సంబంధిత సూచికల్లో గణనీయమైన మార్పులు కనిపించలేదు.మామిడి పండ్లలో పీచు పదార్థాలు, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియకు తోడ్పడడంతోపాటు రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ, బరువు నిర్వహణ, గుండె ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. అవకాడోలో కూడా పీచు పదార్థాలు, అసంతృప్త కొవ్వులు, పొటాషియం ఉంటాయి. ఆహారంలో అనారోగ్యకరమైన కొవ్వులకు బదులుగా అవకాడోలోని అసంతృప్త కొవ్వులను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గేందుకు సహాయపడతాయి. పొటాషియం రక్తపోటు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ రెండు పండ్లను సలాడ్లు, పండ్ల పానీయాలు, ధాన్యాలతో తయారుచేసే వంటకాల్లో సులభంగా చేర్చుకోవచ్చు. మామిడి పండు తీపి రుచిని అందిస్తే, అవకాడో క్రీమ్ వంటి మెత్తని ఆకృతిని ఇస్తుంది.

అయితే ఈ రెండు పండ్లను కలిపి తీసుకోవడం వల్ల విడివిడిగా తీసుకోవడంకంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని ఈ అధ్యయనం నిరూపించలేదు. ఈ పరిశోధనలో 25 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న, మధుమేహానికి ముందు దశలో ఉన్న అధిక బరువు లేదా ఊబకాయం కలిగిన 82 మంది పాల్గొన్నారు.

అంజీరా పండ్లు తరచూ తింటే ఎన్ని లాభాలో తెలుసా..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి పండ్లు ఎంతగా దోహదం చేస్తాయో అందరికీ తెలుసు. ఆరోగ్యంగా ఉండాలంటే ఏ సీజన్‌లో లభించే పండ్లను ఆ సీజన్‌లో తినాలి. వాటిలో కొన్ని తప్పనిసరిగా తినాల్సిన పండ్లు కూడా ఉంటాయి. అలాంటి వాటిలో అంజీర పండ్లు ఒకటి. అంజీరా పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లు చేసే మేలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

లాభాలు

డయాబెటిస్ ఉన్నవారు అంజీరా పండ్లను రోజూ తింటే షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. గుండె సంబంధిత వ్యాధులకు, నెలసరి సమస్యలకు, కిడ్నీ సమస్యలు ఉన్నవాళ్లకు కూడా అంజీరా పండ్లు మేలు చేస్తాయి.అంజీరా పండ్లలో విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం, ఐరన్, ప్రోటీన్‌లు, కార్బోహైడ్రేడ్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లను రోజూ తినడం వల్ల శరీరానికి కావలసిన శక్తి అందుతుంది. ఉత్సాహంగా ఉంటుంది.

మనం బరువు తగ్గడానికి, మన శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించడానికి కూడా అంజీర పండ్లు ఎంతో దోహదం చేస్తాయి.


అంజీరా పండ్లను నీళ్లలో నానబెట్టుకుని తింటే మంచిది. ఉదయం నిద్ర లేచిన వెంటనే రాత్రి నానబెట్టుకున్న అంజీర పండ్లను తినడం వల్ల మన ఆరోగ్యం మెరుగుపడుతుంది.అంతేగాక అంజీర పండ్లతో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. అంజీరా పండ్లు మలబద్ధకాన్ని కూడా తగ్గిస్తాయి. మూలశంఖ వంటి వ్యాధులను నయం చేస్తాయి. అంజీరా పండ్లు తినడం వల్ల బరువు అదుపులోకి వస్తుంది. అధిక రక్తపోటు తగ్గుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు సైతం అంజీరా పండ్లను తినవచ్చు. సంతానలేమి సమస్యను తగ్గించడంలో కూడా అంజీరా పండ్లు దోహదం చేస్తాయి. అంజీర పండ్లు తినడంవల్ల పురుషులలో వీర్యం వృద్ధి జరుగుతుంది. స్త్రీలలో అండోత్పత్తి సమస్యలు తగ్గుతాయి. అంజీరా పండ్లు రక్తహీనతను కూడా తగ్గస్తాయి.

కోడిగుడ్డు చాలామంది ఇష్టంగా తినే ఆహార పదార్థం.

ఆరోగ్య నిపుణులు కూడా రోజుకు ఒకటి నుంచి రెండు గుడ్లు తినడం మంచిదని చెబుతుంటారు. కానీ ఒక పరిశోధనలో మాత్రం గుడ్లు ఎక్కువగా తింటే మధుమేహం బారినపడే ప్రమాదం ఉందని తేలింది. ఎవరైతే రోజుకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ గుడ్లు తింటారో వారిలో మధుమేహం రిస్క్ పెరుగుతుందని పరిశోధకులు వెల్లడించారు. అంతేగాక పురుషుల్లో కంటే మహిళల్లో ఈ రిస్క్ ఎక్కువని తెలిపారు. ఆ పరిశోధన వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఏండ్ల పరిశోధన

చైనాలో అతిగా గుడ్లను ఆహారంగా తీసుకుంటుండటంపై యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా నేతృత్వంలో చైనా మెడికల్ యూనివర్సిటీ, ఖతార్ యూనివర్సిటీ సంయుక్తంగా 18 ఏండ్ల పాటు అధ్యయనం చేశాయి. టైప్-2 మధుమేహం కేసులు రోజురోజుకు పెరగడానికి చైనీయుల ఆహారపు అలవాట్లే ప్రధాన కారణమని పరిశోధకుడు మింగ్ లీ పేర్కొన్నారు. చైనీయులు గత కొన్ని దశాబ్దాలుగా తమ సంప్రదాయ ఆహారపదార్థాలైన ధాన్యాలు, కూరగాయలకు దూరమవుతూ క్రమంగా ప్రాసెస్డ్ ఫుడ్స్‌కు అలవాటుపడ్డారని, చైనాలో మధుమేహులు పెరగడానికి ఇది కారణమని పరిశోధకులు తేల్చారు.



పరిమితి మించవద్దు

ప్రాసెస్డ్ ఫుడ్స్‌తోపాటు అతిగా గుడ్లను వినియోగించడం కూడా టైప్-2 మధుమేహుల సంఖ్య పెరగడానికి కారణమవుతున్నదని వారి 18 ఏండ్ల పరిశోధనలో తేలినట్లు పరిశోధకులు వెల్లడించారు. ఈ 18 ఏండ్ల కాలంలో చైనాలో గుడ్ల వినియోగం రెండింతలయ్యిందని తెలిపారు. తరచూ గుడ్లను ఆహారంగా తీసుకునే వారిలో మధుమేహం రిస్క్ పెరుగుతున్నట్లు, ఫాస్టింగ్ బ్లడ్ గ్లూకోజ్ లెవల్స్ ఎక్కువగా ఉంటున్నట్లు తేలిందని పేర్కొన్నారు. రోజూ 50 గ్రాముల కంటే తక్కువగా గుడ్లను ఆహారంగా తీసుకునే వారిలో 25 శాతం, రోజూ 50 గ్రాముల కంటే ఎక్కువ గడ్లు తినేవారిలో 60 శాతం మధుమేహం రిస్క్ పెరుగుతుందని నిర్ధారించారు. 'చైనా హెల్త్ అండ్ న్యూట్రిషన్ సర్వే' పేరుతో జరిగిన తమ పరిశోధనలో సగటున 50 ఏండ్ల వయసున్న 8,545 మంది పాల్గొన్నారని మింగ్ లీ చెప్పారు.

గుడ్లను నేరుగా తినొద్దా..?

మధుమేహం వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే గుడ్లను ఉడకబెట్టుకుని మాత్రమే తినడం ఉత్తమమని, దానికి ఉప్పు, కారం, కొత్తిమీర లాంటివి జోడించి తీసుకోవాలని మింగ్ లీ సూచించారు. లేదంటే గుడ్లను కూరగాయలతో కలిపి తీసుకోవాలని సలహా ఇచ్చారు. గుడ్లతో వెజిటెబుల్ ఆమ్లెట్‌లు లాంటివి చేసుకోవాలన్నారు. గుడ్లను నేరుగా కాకుండా కూరగాయలతో కలిపి తీసుకోవడం ద్వారా మధుమేహం రిస్క్ తక్కువన్నారు. గుడ్లతో చేసుకునే డిష్‌లలో నెయ్యి, నూనె, చీజ్ లాంటివి వాడకూడదని హెచ్చరిక చేశారు.

అదృష్టం కలిసొచ్చేనా?



అచ్చ తెలుగందం శ్రీలీలకు భారీ సినిమాల్లో అవకాశాలైతే వస్తున్నాయి కానీ..ఆశించిన విజయాలు మాత్రం దక్కడం లేదు. ముఖ్యంగా గత కొన్నేళ్లుగా తెలుగులో ఈ భామకు సరైన విజయాలు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో శ్రీలీల తమిళ సినీరంగంపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం కోలీవుడ్‌లో వరుసగా భారీ సినిమాల్లో నటిస్తున్నది.

ధనుష్ ‘ఓం’, అజిత్ ‘డేర్ డెవిల్’ చిత్రాల్లో అవకాశాలు దక్కించుకున్న ఈ భామ..ప్రస్తుతం రజనీకాంత్ ‘ధర్మన్’లో కీలక పాత్రను పోషిస్తున్నది. ఇటీవలే ఈ సినిమాలో శ్రీలీల పాత్రను పరిచయం చేస్తూ లుక్‌ని విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనికి మంచి స్పందన లభించింది. ఈ నేపథ్యంలో తమిళంలో ‘ధర్మన్’ చిత్రం తన కెరీర్‌కు ఊపునిస్తుందని, తన దశ మారుతుందనే ఆశాభావంతో ఎదురుచూస్తున్నది శ్రీలీల.

సినిమా న్యూస్

ఐకాన్ స్టార్ కోసం గ్యాంగ్ స్టర్ టైటిల్!



అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమాకు పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ‘రాకా’ తర్వాత బన్నీ ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొననున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్న ఈ ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. దీఎ: ాతీఅఝిత్ష్ర ఖశీత్ష్ఘుఎ । 12 చీశీజ 2026 5:53 ాూవీ ాష్ట్రఘతీవ: ఐకాన్ స్టార్ కోసం గ్యాంగ్ స్టర్ టైటిల్! ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ లాక్ అయిన సంగతి తెలిసిందే. బన్నీ -రాకా- నుంచి రిలీవ్ అవ్వగానే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. ఇప్పటికే లోకేష్ బన్నీ ఇమేజ్ కు తగ్గ కథను సిద్ధం చేసి ఉంచారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్ట్ కు సంబంధించిన పనుల్లోనే లోకేష్ బిజీగా ఉన్నారు. లోకేష్ గత చిత్రాలు -లియో-, -కూలీ-లు భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా? వాటిని అందు కోవడంలో విఫలమవ్వడంతో తదుపరి చిత్రంతో హిట్ అందుకుని రేసులో నిలవాలని రేయింబవళ్లు శ్రమిస్తున్నారుఈ నేనపథ్యంలో తాజాగా ఈ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. అల్లు అర్జున్ ఇమేజ్‌కు..లోకేష్ మార్క్ యాక్షన్ శైలికి తగ్గట్టుగా పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.


-పుష్ప- సిరీస్‌తో మాస్ ఆడియన్స్‌లో తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్న బన్నీని మరోసారి పవర్‌ఫుల్ రా అండ్ రస్టిక్ అవతార్‌లో చూపించడానికి లోకేష్ సిద్ధమవుతున్నారు. సాధారణంగా సినిమాలకు క్యాచీగా, మాస్ అప్పీల్ ఉన్న టైటిల్స్ పెట్టే లోకేష్ ఈసారి బన్నీ అలాంటి టైటిల్‌నే ఫిక్స్ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

మామ్ గిల్ట్ అంటే ఏంటో అప్పుడే తెలిసింది!




తొలిసారి గర్భం దాల్చినప్పుడు హార్మోన్ మార్పులు, వాంతులు, శారీరక ఇబ్బందులతో ఎంతో ఇబ్బందిపడ్డానని కియారా అద్వానీ తెలిపారు. ఆ సమయంలో ఆలియా భట్, కత్రినా కైఫ్ వంటి తల్లులైన నటీమణులు తనకు అండగా నిలిచారని చెప్పారు. ప్రసవానంతరం సినిమాల్లోకి రీఎంట్రీ, కుటుంబం-కెరీర్ బ్యాలెన్స్‌పై ఆలియాతో చర్చించినట్లు వెల్లడించారు. దీఎ: ాతీఅఝిత్ష్ర ఖశీత్ష్ఘుఎ । 12 చీశీజ 2026 2:30 ాూవీ ాష్ట్రఘతీవ: మామ్ గిల్ట్ అంటే ఏంటో అప్పుడే తెలిసింది! బాలీవుడ్‌లో కియారా అద్వానీ జర్నీ దేదీప్యమానంగా సాగిపోతుంది. ఓవైపు నటిగా బిజీగా ఉంటూనే? కుటుంబ బాధ్యతలు అంతే విధిగా నిర్వర్తిస్తుంది. అమ్మగా సైతం ప్రమోషన్ రావడంతో? ఆ మాతృత్వపు మధిరిమలను ఆస్వాదిస్తున్నారు. ఈనేపథ్యంలో తాజాగా గర్భదారణ సమయం నుంచి ప్రసవానంతరం దశ వరకు కియారా ఎదుర్కొన్న భావోద్వేగ మార్పుల గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తొలిసారి గర్భం దాల్చినప్పుడు ఎదురయ్యే హార్మోన్ మార్పులు, వాంతులు, శారీరక ఇబ్బందుల వల్ల ఎంతగానో ఇబ్బంది పడ్డానని కియారా గుర్తు చేసుకున్నారు.బాహుబలి 2ను వెనక్కి నెట్టిన రామాయణం.. పుష్ప 2కు కూడా షాక్! ముఖ్యంగా తొలి మూడు నెలలు ఎవరికీ చెప్పలేక మనసులోని భావాలను పంచుకోవడానికి ఓ సరైన వేదిక కోసం వెతికానని తెలిపారు. ఆ సమయంలో తోటి నటీమణులు, తల్లులైన అలియా భట్, కత్రినా కైఫ్, పాత్ర లేఖలతో నిరంతరం టచ్‌లో ఉండి ఒకరికొకరు ధైర్యం చెప్పుకున్నామన్నారు. ఏ పరిశ్రమలోనైనా మహిళలను మహిళలే బాగా అర్థం చేసుకోగలరని కియారా అభిప్రాయపడ్డారు. ప్రసవానంతరం మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇవ్వడం ఎలా? కెరీర్‌ను, కుటుంబాన్ని ఒకే సమయంలో ఎలా బ్యాలెన్స్ చేయాలి? అనే విషయాలపై అలియా భట్‌తో ప్రత్యేకంగా చర్చించినట్లు కియారా తెలిపారు. ాూశ్రీంశీ =ఝు౹ - ఐకాన్ స్టార్ కోసం గ్యాంగ్ స్టర్ టైటిల్! ాూ౹జవతీఅంవఎవత్ ఒక వైపు కుటుంబం.. మరోవైపు వృత్తిని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకెళ్లడం చిన్న విషయం కాదు. ప్రస్తుతం కియారా రెండవ సారి గర్భం దాల్చిన సంగతి తెలిసిందే. మరికొన్ని నెలల్లో మరో బిడ్డకు జన్మనివ్వనుంది. ఈ నేపథ్యంలోనే పరిశ్రమలో తోటి హీరోయిన్ల మధ్య ఇలాంటి ఆరోగ్యకరమైన బాండింగ్ ఉండటం తనకెంతో మానసిక ఊరటనిచ్చిందన్నారు. తొలి సంతానం పుట్టిన తర్వాత ఎదురైన ఒంటరితనాన్ని అధిగమించడానికి ఫ్రెండ్స్ గ్రూప్ ఒకరికొకరు సపోర్ట్‌గా నిలిచారని తెలిపారు. షూటింగ్‌లు, బిజీ షెడ్యూల్స్ మధ్య కూడా తల్లులుగా తమ బాధ్యతలను ఎలా నిర్వర్తిస్తున్నారనే అంశాలపై తరచూ ఫోన్లలో మాట్లాడుకుంటున్నట్లు తెలిపారు.

బయట 100 కెమెరాలు.. లోపల వైట్ సోఫా రూల్!



బయట 100 కెమెరాలు..లోపల వైట్ సోఫా రూల్! బాలీవుడ్ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా ఏటా నిర్వహించే దీపావళి పార్టీకి పరిశ్రమలో ఎలాంటి క్రేజ్ ఉందో చెప్పనవసరం లేదు. మనీష్ ముంబై నివాసంలో జరిగిన గ్రాండ్ సెలబ్రేషన్స్‌కు సంపన్న వ్యాపారవేత్తలు, 350 మందికి పైగా బాలీవుడ్ స్టార్స్ సహా మీడియా కెమెరాలు పెద్ద ఎత్తున సందడి చేసాయి. అయితే ఈ హై-ప్రొఫైల్ పార్టీ లోపల అసలేంజరుగుతుంది? తారలు ఎలా ప్రవర్తిస్తారు? అనే విషయాలపై ఓ ప్రముఖ జర్నలిస్ట్ నమ్రతా జకారియా ఆర్టికల్ రూపంలో ఎవరికీ తెలియని రహస్యాలను బయటపెట్టారు. 2027లో బ్లాస్టింగ్ మామూలుగా ఉండదు! మనీష్ మల్హోత్రా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ..బయట కనిపించే ఫోటోల వెనుక పెద్ద తంతే ఉంటుందని రిపోర్టులు చెబుతున్నాయి. ఈసారి నివాసంలో 200 మందిని మాత్రమే ఆహ్వానించాలనుకున్నా? చివరికి అతిథుల సంఖ్య 350కి చేరింది.

ఇంతియ్యాజ్ అలీ ‘ఓ సాథి రే’ విడుదల తేదీ ఖరారు!



బాలీవుడ్ దర్శకుడు ఇంతియాజ్ అలీ కొత్త రొమాంటిక్ సిరీస్ ‘ఓ సాథి రే’ విడుదల తేదీ ఖరారైంది. అదితి రావు హైదరి, అవినాష్ తివారీ, అర్జున్ రాంపాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సిరీస్ డిసెంబర్ 4న ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. విడాకులు తీసుకోబోతున్న ఒక జంట ప్రయాణంలో ఎదురయ్యే ప్రేమ, అసమానతలు, భావోద్వేగాల సంక్లిష్టతలను ఈ సిరీస్ అత్యద్భుతంగా ఆవిష్కరించనుంది. ఈ ప్రాజెక్ట్‌ను విండో సీట్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఇంతియాజ్ అలీ, మోహిత్ చౌదరి, శిబాశిష్ సర్కార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దీనికి ఇంతియాజ్ అలీ సృష్టికర్తగా వ్యవహరించగా, ఆరిఫ్ అలీ